News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

CK చంద్రకాంత్ NEWS
తెలుగు దినపత్రిక
Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :208 | ఖమ్మం | శుక్రవారం , సెప్టెంబర్ 13, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కమ్యూనిస్ట్ యోధుడు ఏచూరి కన్నుమూత

- అనారోగ్యంతో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస
- లంగ్స్‌లో ఇన్‌ఫెక్షన్‌తో హాస్పిటల్‌లో చేరిక
- పరిస్థితి విషమించడంతో మృతి
- డెడ్‌బాడీని ఎయిమ్స్‌కు డొనేట్ చేసిన కుటుంబ సభ్యులు
- స్టూడెంట్ నేత నుంచి రాజ్యసభ సభ్యుడిగా
- ఐదు దశాబ్దాల పాటు ప్రజా సేవ
- సంతాపం ప్రకటించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోదీ



న్యూఢిల్లీ:కమ్యూనిస్టు యోధుడు, సీపీఎం జనరల్ సెక్రటరీ సీతారాం ఏచూరి (72) కన్నుమూశారు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్‌తో ఢిల్లీలోని ఎయిమ్స్‌లో కొద్ది వారాలుగా చికిత్స పొందుతున్న ఆయన.. ఆరోగ్యం విషమించడంతో గురువారం మధ్యాహ్నం 3.03 గంటలకు

వివరాలు 2లో..



# రణరంగం

## అరికెపూడి గాంధీ X పాడి కౌశిక్ రెడ్డి

- భారాస ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే గాంధీ
- లోపలికి చొచ్చుకువెళ్లిన కాంగ్రెస్ కార్యకర్తలు
- రాళ్లు, టమాటాలు, కోడిగుడ్లతో దాడి
- గాంధీ అరెస్ట్.. సాయంత్రం ఇంటికి తరలించిన పోలీసులు
- భారాస నేతల అరెస్టుతో ఉద్రిక్తత

వివరాలు 2లో..




# ఫిరాయింపులపై స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారు



- అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే ఇక్కడా జరుగుతుంది
- మా ప్రభుత్వానికొచ్చిన ఢోకా ఏమీలేదు
- కేసీఆర్ లక్కీ నంబర్ నా దగ్గరుంది
- పీఏసీ అధ్యక్షుడిగా అరెకపూడి గాంధీ ఓటింగ్ ద్వారా ఎన్నికయ్యారు
- మేం భారాసతో అప్రజాస్వామికంగా వ్యవహరించడంలేదు
- కేంద్ర బృందం నివేదిక ఇచ్చాకే వరద నష్టంపై హోంమంత్రిని కలుస్తా
- పార్టీలో నిర్ణయం తర్వాతే మంత్రివర్గ విస్తరణ
- విలేకరులతో ఇష్టాగోష్ఠిలో సీఎం రేవంత్

“ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే నిర్ణయం తీసుకుంటారు. అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే తెలంగాణలోనూ జరుగుతుంది. మా ప్రభుత్వం మొదలైనప్పటి నుంచి పడగొడతామని భారాస, భాజపాలే పదేపదే చెప్పాయి. కానీ, కేసీఆర్ లక్కీనంబరు

వివరాలు 2లో..

# ఆర్థిక అధికారాలపై కేంద్రం పెత్తనమేంది?

- ఈ తీరుతోనే రాష్ట్రాల అభివృద్ధికి ఆటంకం : భట్టి విక్రమార్క
- సెస్, సర్ చార్జీలు మొత్తం కేంద్రానికేనా..
- సహకార సమాఖ్య స్ఫూర్తి ఏమైంది?
- రాష్ట్రాలకు సమాన అవకాశాలు కల్పించాల్సిందే
- దక్షిణాది రాష్ట్రాల కాంక్లేవ్‌లో డిప్యూటీ సీఎం



రాష్ట్రాలన్నీ కలిసే యూనియన్ అనే సమాఖ్య స్ఫూర్తిని కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నదని, రాజ్యాంగం ప్రకారం రాష్ట్రాలకు లభించే హక్కులను హరిస్తున్నదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్థికంగా రాష్ట్రాలకు అన్యాయం చేయడమే కాకుండా వాటి అభివృద్ధిని, సంక్షేమాన్ని అడ్డుకునేలా వ్యవహరిస్తున్నదని, ఇది అభివృద్ధికి అడ్డంకిగా మారిందని అన్నారు. గురువారం తిరువనంతపురంలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల ఆర్థిక మంత్రుల కాంక్లేవ్‌లో భట్టి మాట్లాడారు. కేంద్రానికి రాష్ట్రానికి మధ్య ఆర్థిక సంబంధాలు టెక్నికల్ అంశం మాత్రమే కాదని, సమానత్వం, స్వయంప్రతిపత్తి, సమర్థత సూత్రాల ప్రాతిపదికన రాజ్యాంగ స్ఫూర్తిని అమలు చేయడమని అన్నారు. ఈ సూత్రాలను పాటించడంలో

వివరాలు 2లో..

# ఇంటింటికి ఇసుక డెలివరీకి 3 వేల లారీలు

## గనులశాఖ వద్ద రిజిస్ట్రేషన్ చేసుకున్న యజమానులు

## రవాణా ఛార్జీల ఖరారుపై కసరత్తు



ఉచిత ఇసుక విధానంలో భాగంగా వినియోగదారులపై రవాణా ఖర్చుల భారాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ చేసుకున్నప్పుడే.. ఇంటి వద్దకు డెలివరీ కావాలనుకునే వాళ్లు ఆప్షన్ ఇస్తే, లారీలో ఇసుక సరఫరా చేయనున్నారు. ఇందులో భాగంగా రీచ్‌లు, స్టాక్ పాయింట్ల నుంచి వినియోగదారుల ఇళ్లకు ఇసుక రవాణా చేసేందుకు ఆసక్తి ఉన్న లారీల యజమానులు.. గనులశాఖ వద్ద రిజిస్టర్ చేసుకోవాలని జిల్లాల్లో కలెక్టర్లు ఆదేశించారు. దీంతో అన్ని జిల్లాల్లో కలిపి ఇప్పటికి 3 వేల లారీల యజమానులు తమ వాహనాల వివరాలను నమోదు చేయించుకున్నారు. ఈ సంఖ్య మరింత

వివరాలు 2లో..

# సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- కూటమి ప్రభుత్వం వచ్చాక పవన్ కు విజయవాడలో క్యాంపు కార్యాలయం
- అయితే మంగళగిరి నివాసం నుంచే కార్యకలాపాలు సాగించాలని పవన్ నిర్ణయం
- విజయవాడ క్యాంపు కార్యాలయ భవనాన్ని, ఫర్నిచర్ ను వెనక్కి తీసుకోవాలని విజ్ఞప్తి

వివరాలు 2లో..

# పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు త్వరలో

## ముడిచమురు ధరల క్షీణత నిలబడితేనే



దేశీయ విపణిలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను ప్రభుత్వం త్వరలో తగ్గించే అవకాశం ఉందని అధికార – పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు మూడేళ్ల కనిష్ఠానికి చేరడమే ఇందుకు నేపథ్యం. ఈ ధరలు స్థిరంగా, తక్కువగా ఉంటేనే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల

వివరాలు 2లో..

# జగన్‌తో సెల్ఫీ దిగిన కానిస్టేబుల్‌కు ఛార్జిమెమో



గుంటూరు జిల్లా కారాగారం వద్ద బుధవారం వైకాపా అధినేత జగన్‌తో సెల్ఫీ తీసుకున్న జైలు కానిస్టేబుల్ ఆయేషాబానుకు ఛార్జి మెమో ఇస్తామని జైలర్ రవిబాబు తెలిపారు. ఆమె వివరణ ఆధారంగా కమిటీ వేసి తదుపరి చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. జైలులో ఉన్న మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను పరామర్శించి వెలుపలకు వచ్చిన జగన్‌తో కానిస్టేబుల్ ఆయేషాబాను తన కుమార్తెతో వచ్చి సెల్ఫీ తీసుకున్నారు. ఇది సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. విధి నిర్వహణను పక్కన పెట్టి ఆమె ఇలా చేయడంపై విమర్శలొచ్చాయి. ఈ అంశంపై జైలు సూపరింటెండెంట్ రఘుతో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఆయన అందుబాటులోకి రాలేదు.

# సతీసమేతంగా ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



- అమరావతి విచ్చేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి
- హార్దికస్వాగతం పలికిన సీఎం చంద్రబాబు
- ఇది మర్యాదపూర్వక భేటీ అని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో..

# రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలి



- రాహుల్ గాంధీ మాట్లాడే మాటలను సంఘ విద్రోహ శక్తులు సమర్థిస్తుంటాయన్న బీజేపీ నేత
- ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని నిలదీత
- హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతున్నారని ఆగ్రహం

వివరాలు 2లో..

# ఫిరాయింపులపై రగడ

పార్టీ ఫిరాయింపులపై హుజూరాబాద్ భారాస ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీల మధ్య ఆరోపణలపర్వం గురువారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. గాంధీ ఇంటికి వెళ్లి తాను భారాస జెండా ఎగురవేస్తానని కౌశిక్‌రెడ్డి సవాలువిసిరారు. ప్రతిగా హైదరాబాద్ మసీదు బండ ప్రాంతంలోని కౌశిక్‌రెడ్డి ఇంటికి గాంధీ వెళ్లడంతో ఉద్రిక్తత తలెత్తింది. అక్కడ కాంగ్రెస్ శ్రేణులు, భారాస నాయకులు, కార్యకర్తలు బాహాబాహీకి దిగారు. భారాస నేతల అరెస్టు సందర్భంగా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. కౌశిక్‌రెడ్డి తనపై చేసిన వ్యాఖ్యలపై గాంధీ గురువారం ఉదయం నుంచే ఆగ్రహంతో ఉన్నారు. హైదరాబాద్‌లోని వివేకానందనగర్‌లో తన ఇంటికి వచ్చిన కార్యకర్తలతో మాట్లాడుతుండగా... కౌశిక్‌రెడ్డి ఇంటికి వెళ్లి.. బుద్ధి చెప్పాలంటూ అనుచరులు నినాదాలు చేశారు. దీంతో ఆయన భారీ కాన్వాయ్‌తో బయలుదేరారు. కౌశిక్‌రెడ్డి మాటల వల్లే తాను స్పందిస్తున్నానని విలేకరులతో తెలిపారు. ఆయన భారాసలో చీడపురుగని వ్యాఖ్యానించారు. తన ఇంటిపై ఆ పార్టీ జెండా ఎగురవేసే అధికారం కౌశిక్‌రెడ్డికి ఎవరిచ్చారని గాంధీ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు టికెట్లు ఇచ్చేటప్పుడు బాత్రూంలోకి వెళ్లి సమాచారాన్ని వేరే పార్టీకి చేరవేసి దళారీలా వ్యవహరించిన తీరు గుర్తుకురాలేదా అని ఆరోపించారు. ఏడున్నర లక్షల మంది ఓటర్లకు తాను ప్రతినిధినని, వారికే జవాబుదారీగా ఉంటానని తెలిపారు. మసీదుబండలో కౌశిక్‌రెడ్డి నివాసానికి వెళ్లిన గాంధీ అనుచరులు రాళ్లు, కోడిగుడ్లు, టమాటాలు విసిరేశారు. పూలకుండీలను ధ్వంసం చేశారు. ఇంట్లోకి దూసుకెళ్తుండగా భారాస కార్యకర్తలు, పోలీసులు వారిని అడ్డుకున్నారు. అప్పటికే కిటికీ అద్దాలు పగిలిపోయాయి. పరిస్థితి విషమిస్తుండడంతో పోలీసులు గాంధీని అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్‌ఠాణాకు తరలించారు. సాయంత్రం 6 గంటల ప్రాంతంలో ఆయన్ను ఇంటికి తరలించారు. గాంధీతో పాటు మరికొందరికి సాయంత్రం సమయంలో నోటీసులిచ్చి వదిలేశారు.

### గృహనిర్బంధం... భారాస ఎమ్మెల్యేల రాక

ఎమ్మెల్యే గాంధీ నివాసానికి వెళ్లేందుకు కౌశిక్‌రెడ్డి ప్రయత్నిస్తున్నారని తెలుసుకున్న పోలీసులు గురువారం ఉదయం ఆయన్ను గృహనిర్బంధం చేశారు. తనను ఎందుకు అడ్డుకుంటున్నారంటూ కౌశిక్‌రెడ్డి పోలీసులను ప్రశ్నించారు. మేడ్చల్ జిల్లా భారాస కార్యాలయం నుంచి శుక్రవారం ఉదయం వందల మంది భారాస కార్యకర్తలు, నాయకులతో ఎమ్మెల్యే గాంధీ ఇంటికి వెళ్దామంటూ శ్రేణులకు పిలుపునిచ్చారు. కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడి సమాచారం తెలుసుకున్న భారాస నేతలు హరీశ్‌రావు, ఎర్రబెల్లి దయాకర్‌రావు, మాధవరం కృష్ణారావు, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, సబిత తదితరులు ఆయన నివాసానికి చేరుకుని సంఘీభావం ప్రకటించారు.

### ఉద్రిక్తత మధ్య ఠాణాకు తరలింపు

కౌశిక్‌రెడ్డి ఇంటిపైదాడి చేసినవారిని కఠినంగా శిక్షించాలని, ఎమ్మెల్యే గాంధీపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలంటూ భారాస ఎమ్మెల్యేలు, కార్యకర్తలు మధ్యాహ్నం గచ్చిబౌలిలోని సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌కు చేరుకున్నారు. పదుల సంఖ్యలో, నాయకులు, కార్యకర్తలు రావడంతో పోలీసులు అనుమతించలేదు. దీంతో పోలీస్ ఉన్నతాధికారులకు మాజీ మంత్రి హరీశ్‌రావు ఫోన్ చేయగా ముఖ్య నాయకులు రావాలంటూ సంయుక్త కమిషనర్ జోయల్ డేవిస్ చెప్పారు. ఆయన్ను కలిసేందుకు వెళ్తుండగా.. వారిని కార్యకర్తలు అనుసరించారు. పోలీసులు అనుమతించకపోవడంతో కౌశిక్‌రెడ్డి అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్యే గాంధీపై కేసులు నమోదు చేసేంతవరకూ తాము కదలబోమంటూ ఆందోళనకు దిగిన మాజీ మంత్రి హరీశ్‌రావు తదితరుల్ని పోలీసులు అదుపులోకి తీసుకుని తలకొండపల్లి, కేశంపేట పోలీస్‌స్టేషన్లకు తరలించారు. మార్గంమధ్యలో భారాస శ్రేణులు అడుగడుగునా ఆందోళనలకు దిగడంతో పటిష్ఠ బందోబస్తు నడుమ తీసుకెళ్లారు. భారాస ఎమ్మెల్యేలు మాగంటి గోపీనాథ్, లక్ష్మారెడ్డి, కేపీ వివేకానంద్, సంజయ్, మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీలు మధుసూదనాచారి, శంభీపూర్‌రాజు తదితరుల్ని తలకొండపల్లికి తరలించారు. రాత్రి 9.30 గంటల సమయంలో వారిని వదిలేశారు. ఆందోళనల దృష్ట్యా మాజీ మంత్రి హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, గంగుల కమలాకర్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర ఉన్న వాహనాన్ని కేశంపేట ఠాణాకు తరలించారు. హరీశ్‌రావు ఉన్న వాహనాన్ని భారాస శ్రేణులు వాహనాలను అనుసరించడంతో పాటు గ్రామాల్లో ఎక్కడికక్కడ అడ్డుకునే ప్రయత్నం చేశాయి. వాహనాలు షాద్‌నగర్ దాటాక ఆందోళనలు మరింత పెరిగాయి. కేశంపేట మండలం అల్వాల్ దగ్గర భారాస కార్యకర్తలు వాహనాలను అడ్డుకున్నారు. ఎంతకీ కదలకపోవడంతో పోలీసులు చెదరగొట్టారు. కేశంపేట ఠాణాలో భారాస నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.

# కమ్యూనిస్ట్ యోధుడు ఏచూరి కన్నుమూత

- మొదటి పేజీ తరువాయి

తుదిశ్వాస విడిచారు. సీతారాం ఏచూరి మృతి వార్తను ఆయన కుటుంబ సభ్యులతో పాటు ఎయిమ్స్ డాక్టర్లు ధృవీకరించారు. ఆగస్టు 19న అస్వస్థతకు గురైన ఏచూరిని.. కుటుంబ సభ్యులు ఎయిమ్స్‌కు తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో ఉంచి డాక్టర్లు ట్రీట్‌మెంట్ ఇచ్చారు. ఆరోగ్య పరిస్థితి మరింత విషమించడంతో ఐసీయూకు తరలించారు. ట్రీట్‌మెంట్‌కు బాడీ సహకరించకపోవడంతో చివరికి తుది శ్వాస విడిచారు.ఆయన కుటుంబ సభ్యులు డెడ్‌బాడీని టీచింగ్, రీసెర్చ్ కోసం ఢిల్లీ ఎయిమ్స్ హాస్పిటల్‌కు డొనేట్ చేసినట్టు డాక్టర్లు ప్రకటించారు. రెండు రోజుల పాటు డెడ్‌బాడీ ఎయిమ్స్‌లోనే ఉంటుంది. తర్వాత ఆయన అభిమానులు, నేతలు నివాళులర్పించేందుకు వీలుగా సీపీఎం హెడ్‌క్వార్టర్ ఏకేజీ భవన్‌కు తరలిస్తారు. ఆ తర్వాత డెడ్‌బాడీని మళ్లీ ఎయిమ్స్‌కు తీసుకొస్తారని డాక్టర్లు ప్రకటించారు.

### హైదరాబాద్‌లోనే ప్రైమరీ ఎడ్యుకేషన్

1952, ఆగస్టు 12న చెన్నైలో తెలుగు కుటుంబంలో జన్మించిన ఏచూరి.. బాల్యం మొత్తం హైదరాబాద్‌లోనే గడిపారు. ఆయన తండ్రి సర్వేశ్వర సోమయాజుల ఏచూరి ఏపీఎస్ ఆర్టీసీలో ఇంజినీర్‌గా, తల్లి కల్పకం ఏచూరి గవర్నమెంట్ ఎంప్లాయ్‌గా పని చేశారు. హైద రాబాద్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో సీతారాం ఏచూరి ప్రాథమిక విద్యనభ్యసించారు. 1969 నాటి తెలంగాణ ఉద్యమ టైమ్‌లో ఢిల్లీకి వెళ్లిన ఆయన.. అక్కడి ప్రెసిడెంట్స్ ఎస్టేట్ స్కూల్‌లో చేరారు. 12వ తరగతి వరకు అక్కడే చదివారు. ప్రఖ్యాత సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో ఆర్థిక శాస్త్రంలో బీఏ పూర్తి చేశారు. జేఎన్‌యూ నుంచి ఎంఏ ఎకనామిక్స్‌లో గోల్డ్ మెడల్ సాధించారు. అక్కడే పీహెచ్‌డీలో చేరినా.. ఎమర్జెన్సీ టైమ్‌లో అరెస్ట్ కావడంతో అడ్మిషన్ రద్దయింది. సీతారాం మొదటి భార్య ఇంద్రాణి మజుందార్. తర్వాత, జర్నలిస్టు సీమా చిశ్తీని రెండో పెండ్లి చేసుకున్నారు. వీరికి ముగ్గురు పిల్లలు. కూతురు అఖిల, కొడుకులు డానిశ్, ఆశీశ్ ఏచూరి ఉన్నారు. కొడుకు ఆశీశ్ ఏచూరి (34).. 2021లో కరోనా బారిన పడి చనిపోయారు. ఉమ్మడి ఏపీ సీఎస్ మోహన్ కందాకు ఏచూరి మేనల్లుడు. కూతురు అఖిల ఏచూరి.. యూనివర్సిటీ ఆఫ్ ఎడిన్‌బర్గ్, యూనివర్సిటీ ఆఫ్ సెయింట్ ఆంద్రూస్‌లో ప్రొఫెసర్‌గా పని చేస్తున్నారు.

# ఆర్థిక అధికారాలపై కేంద్రం పెత్తనమేంది?

- మొదటి పేజీ తరువాయి

కేంద్ర ప్రభుత్వం విఫలమైందని, ఫెడరల్ స్ట్రక్చర్‌కు విఘాతం కలిగిస్తున్నదని, రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకుంటున్నదని, అంతిమంగా రాష్ట్రాల మధ్య అనైక్యతకు, అసమానతకు కారణమవుతున్నదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వాటి పరిధిలో బలంగా ఉండాలన్నది రాజ్యాంగ మౌలిక సూత్రమని, రాష్ట్రాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకునే రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్.. కేంద్ర అధికారాలను పరిమితం చేశారని డిప్యూటీ సీఎం గుర్తుచేశారు. రాష్ట్రాలకు స్వయంప్రతిపత్తి ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారని నొక్కిచెప్పారు. అది విఫలమైతే రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చేయడానికి దారితీస్తుందని గుర్తుచేశారు. ఇప్పుడు రాష్ట్రాల ఆర్థిక అధికారాలను కేంద్రం కబ్జా చేయడంతో అవసరమైనన్ని నిధుల్లేక అభివృద్ధికి ఆటంకం ఏర్పడుతున్నదని వివరించారు.

### వాస్తవ నిధులు రాష్ట్రాలకు అందుతలే..

కేంద్రానికి రాష్ట్రాలు వసూలు చేసి ఇస్తున్న పన్నుల్లో 13వ ఫైనాన్స్ కమిషన్ సమయానికి 32% మాత్రమే రాష్ట్రాలకు పన్నుల వాటాలో అందేవని, 14వ ఆర్థిక సంఘం దీన్ని 42%కి పెంచడంతో కాస్త వెసులుబాటు లభించిందని భట్టి అన్నారు. కానీ, పూర్తి స్థాయిలో న్యాయం లభించలేదని, ఆ 10% పెంపుతో వాస్తవ నిధుల వరద రాష్ట్రాలకు అందట్లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సెస్, సర్‌చార్జీల పేరుతో వసూళు చేయడమే ఇందుకు కారణమని

ఇలా సమకూరిన ఆదాయంలో రాష్ట్రాలకు ఎలాంటి వాటా ఉండట్లేద ని, మొత్తం కేంద్రానికే పోతున్నాయని చెప్పారు. దేశం మొత్తం జీడీపీలో ఈ రూపంలో అందుతున్న ఆదాయం దాదాపు 28% అని పేర్కొన్నారు. సెస్, సర్ చార్జీలు తాత్కాలికమేనని కేంద్రం చెప్తున్నా మరో రూపంలో ఏటా శాశ్వత ప్రాతిపదికన అమలు చేస్తూ ఉన్నదన్నారు.

### దక్షిణాది రాష్ట్రాలకు కోత

రాష్ట్రాలకు జీఎస్టీ పరిహారం చెల్లింపులోనూ కేంద్రం తాత్సారం చేస్తున్నదని, ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో రూపొందించుకున్న అంచనాలకు అనుగుణంగా సకాలంలో అందకపోవడంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు నిధుల సంకటం ఏర్పడుతున్నదని డిప్యూటీ సీఎం భట్టి అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు జనాభా రీత్యా 19% ఉన్నప్పటికీ మొత్తం జీడీపీలో 30% వాటాను అందిస్తున్నాయని

కానీ, డివొల్యూషన్ ద్వారా 21% (11వ ఆర్థిక సంఘం) అందితే 15వ ఆర్థిక సంఘం నాటికి 15.8% మాత్రమే అందుతున్నదన్నారు. జనాభా నియంత్రణకు కేంద్రం ఇచ్చిన ఆదేశాలను సమర్ధవంతంగా అమలు చేసినందుకు ప్రోత్సాహం లభించడానికి బదులుగా ఆర్థిక నిధుల విడుదలకు జనాభా లెక్కలను (2011నాటి) ప్రామాణికంగా తీసుకోవడంతో కోత పడినట్లయిందన్నారు.

### రాష్ట్రాలపై ఇన్ని కండిషన్లు పెట్టుడేంది?

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు కోసం రాష్ట్రాలకు ఇస్తున్న నిధులకు దేశమంతా ఒకే ఫార్ములాను రూపొందించడంతో రాష్ట్రాల్లోని ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా ఖర్చు చేయడంలో చిక్కులు వస్తున్నాయని భట్టి పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఇస్తున్న రూ. 4.80 లక్షల కోట్లలో ఆర్థిక సంఘం ద్వారా రాష్ట్రాలకు అందే నిధులు మూడోవంతు (రూ. 1.32 లక్షల కోట్లు)గానే ఉన్నాయన్నారు. ఇంకోవైపు రాష్ట్రాలు తీసుకునే అప్పుల విషయంలోనూ కేంద్రం జోక్యం చేసుకుని పరిమితుల ఆంక్షలు విధిస్తున్నదని, కానీ కేంద్రం మాత్రం యధేచ్ఛగా అప్పులు తీసుకుంటున్నదన్నారు. మరోవైపు పార్లమెంటు నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియకు కూడా 2011 జనాభా లెక్కలనే ప్రామాణికంగా తీసుకుంటున్నందున జనాభా నియంత్రణ (ఫ్యామిలీ ప్లానింగ్)ను సమర్ధంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు సీట్లు తగ్గి పార్లమెంటులో గొంతు వినిపించలేని పరిస్థితి నెలకొన్నదని వ్యాఖ్యానించారు.

### పన్నుల వాటా 50శాతానికి పెంచాలి

వీటన్నింటి నేపథ్యంలో రాష్ట్రాలకు పన్నుల వాటాలో 50% అందాలని భట్టి డిమాండ్ చేశారు. జీడీపీలో ఆయా రాష్ట్రాల కంట్రిబ్యూషన్‌కు తగిన నిష్పత్తి ప్రకా రం ఇవ్వాలని, కేంద్రం ప్రస్తుతం వసూలు చేస్తున్న సెస్, సర్‌చార్జీల విషయంలో రాష్ట్రాలకూ వాటా ఇచ్చే లా మార్పులు జరగాలని అన్నారు. రాష్ట్రాలు తీసుకునే రుణాలపై కేంద్ర పరిమితులను ఎత్తివేసి స్వయంప్రతిపత్తి కల్పించాలని

నియోజకవర్గాల డీలిమిటేషన్‌లో దక్షిణాది రాష్ట్రాలకు పొలిటికల్ వాయిస్ ఉండేలా నిబంధనలను, గైడ్‌లైన్స్ మార్చాలని, ఆర్థిక అంశాల్లో సహకార సమాఖ్య స్ఫూర్తిని అక్షరాలా కేంద్రం అమలు చేయాలని అన్నారు. అన్ని రాష్ట్రాల నుంచి ఇదే తరహా అభిప్రాయాలను వ్యక్తం చేయడంతో 16వ ఆర్థిక సంఘానికి, కేంద్ర ప్రభుత్వానికి ఈ కాంక్లేవ్‌లో చేసిన తీర్మానాన్ని పంపాలన్న నిర్ణయం జరిగింది.

# ఫిరాయింపులపై స్పీకర్ రాజ్యాంగబద్ధంగానే వ్యవహరిస్తారు

- మొదటి పేజీ తరువాయి

మా దగ్గరున్నందున ప్రభుత్వానికేమీ ఢోకా లేదు” అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కూర్పుపై పార్టీ పెద్దలతో చర్చించడానికి దిల్లీకొచ్చిన ఆయన ఇక్కడ గురువారం తన అధికార నివాసంలో విలేకరులతో వివిధ అంశాలపై ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. అంతకుముందు పార్టీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో సమావేశమయ్యారు. తర్వాత తన నివాసంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలుతో కలిసి మధ్యాహ్న భోజన సమయంలో మంత్రివర్గ విస్తరణ, పీసీసీ కూర్పుపై సమాచాలోచనలు జరిపారు. పార్టీ నిర్ణయం తీసుకున్న తర్వాతే తాను విస్తరణపై ముందుకెళ్తానని చెప్పారు. పీసీసీ అధ్యక్షుడు ఇప్పుడే నియమితులయ్యారని, ఆయన్ను కొంత కుదురుకోనివ్వండని చెప్పడం ద్వారా విస్తరణకు మరికొంత సమయం పట్టే అవకాశముందన్న సంకేతం ఇచ్చారు. హైదరాబాద్‌లో పాత్రికేయుల గృహనిర్మాణ సంఘానికి భూమి అప్పగించినందుకు దిల్లీలోని పాత్రికేయులు ఆయనకు శాలువాకప్పి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడిన విషయాలు ఆయన మాటల్లోనే...

### అదంతా భారాస మైండ్‌గేమ్‌లో భాగమే

ఉప ఎన్నికలొస్తాయని భారాస మైండ్‌గేమ్ ఆడేందుకు ప్రయత్నిస్తోంది. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై స్పీకర్లు రాజ్యాంగబద్ధంగా నడుచుకుంటారు. అన్ని రాష్ట్రాల్లో జరిగినట్లే ఇక్కడా జరుగుతుంది. కేసీఆర్ కోసం కొత్త రాజ్యాంగమేమీ ఉండదు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితేనే అనర్హతవేటు వేయొచ్చంటే మా 65 మంది ఎమ్మెల్యేలు ఎప్పటికీ మా దగ్గరే ఉంటారు. అప్పుడు ప్రభుత్వానికి వచ్చే ముప్పేమీ ఉండదు. మా ప్రభుత్వాన్ని పడగొడతామని భాజపా, భారాసలు ప్రకటించిన తర్వాతే ఈ చర్చ(ఫిరాయింపులు) మొదలైంది. భారాస వాళ్లు ఎన్ని ఉప ఎన్నికలు తెస్తారన్న దానిపై నేను మాట్లాడటంలేదు. ఎవరైనా అటూఇటూ చూస్తే అనర్హత వేటుపడాలంటే ప్రభుత్వానికి వచ్చిన ఢోకా ఏమీ ఉండదు కదా. ప్రభుత్వానికి ఢోకానే లేనప్పుడు ఇలాంటి పంచాయతీలు అప్రస్తుతం. భారాస, భాజపాల నాయకులు కోర్టుకుపోయి ఏదో ఉత్తర్వులు తెచ్చామంటున్నారు. వారెలాంటి ఆదేశాలు తెచ్చినా అది పాలక పార్టీకి అనుకూలమే. మేం పక్కపార్టీల ఎమ్మెల్యేలను తీసుకున్నామని వారు ఆరోపిస్తున్నారు. అలా తీసుకొనే అవకాశమే లేకుండా చట్టాన్ని పకడ్బందీగా చేసి, తాళ్లు తెచ్చి కట్టేస్తే వాళ్లకంటే మేమే ఎక్కువ సంతోషిస్తాం.

వాళ్లు ప్రభుత్వం చేసే పనుల గురించి మాట్లాడకుండా తొలిరోజు నుంచే... నీ ప్రభుత్వం ఉండేది మూణ్నెళ్లే, ఆర్నెల్లే అనడమంటే అర్థం పడగొడతామనే కదా? ఒకవైపు పడగొడతామని చెబుతున్నది వాళ్లే... మరోవైపు పార్టీ ఎమ్మెల్యేలు ఎటూ కదలకుండా ఉండాలని చెబుతున్నదీ వాళ్లే. వారు చెప్పినట్లే ఎమ్మెల్యేలంతా కలిసికట్టుగా ఉండాలనే కోరుకుంటున్నా. అప్పుడు మా 65తోపాటు సీపీఐ ఎమ్మెల్యే కలిపి 66 మంది ప్రభుత్వం వైపు ఉంటారు. కేసీఆర్ లక్కీ నంబరు(6) నాదగ్గర ఉంది.

### పీఏసీ పదవికి పార్టీ ప్రతిపాదన అవసరం లేదు

అరెకపూడి గాంధీకి భారాస సభ్యుడి హోదాలోనే ప్రజాపద్దుల సంఘం అధ్యక్ష పదవి దక్కింది. ఆ పదవికి పార్టీ ప్రతిపాదన అవసరం లేదు. అధ్యక్ష ఎన్నిక కోసం నోటిఫికేషన్ ఇస్తే ఆసక్తి ఉన్నవారు నామినేషన్లు వేశారు. రహస్య ఓటింగ్ విధానంలో అరెకపూడి గాంధీ గెలిచారు. ఇదివరకు తెదేపా రాజ్యసభ సభ్యుడిగా ఉన్న సీఎం రమేష్ కూడా ఇలా పీఏసీ సభ్యత్వానికి జరిగిన ఎన్నికలో 160 ఓట్లతో గెలిచారు. అసెంబ్లీ చివరిరోజు స్పీకర్... పార్టీల బలాబలాలను ప్రకటించారు. అందులో భారాస సభ్యుల సంఖ్యను 38గా చెప్పారు. దానికి భారాస నాయకులెవ్వరూ అభ్యంతరం వ్యక్తంచేయలేదు. అలాంటప్పుడు అరెకపూడి ఆ పార్టీ సభ్యుడికిందే లెక్క. ఇప్పుడు పీఏసీ ఉదంతాన్ని ప్రశ్నిస్తున్న వారు 2018 నుంచి 2023 వరకు కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షంగా ఉన్నప్పటికీ పీఏసీ ఛైర్మన్‌గా అక్బరుద్దీన్ ఒవైసీ ఎలా వ్యవహరించారన్న ప్రశ్నకు సమాధానం చెప్పాలి.

## రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలి

కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ దేశాన్ని వదిలి వెళ్లిపోవాలని కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇటాలియన్ పార్టీ అని ఆరోపించారు. బండి సంజయ్ నేడు హైదరాబాద్‌లోని రాంగోపాల్‌పేటలో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యల నుంచి దృష్టి మళ్లించేందుకే బీఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొత్త నాటకానికి తెరలేపారన్నారు.రాహుల్ గాంధీ మాట్లాడే మాటలను దేశద్రోహ, సంఘ విద్రోహ శక్తులు సమర్థిస్తుంటాయని, ఇలా సమర్థించడం వెనుక ఆంతర్యం ఏమిటో చెప్పాలని నిలదీశారు. ఉగ్రవాద సంస్థలకు, రాహుల్ గాంధీకి ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అని ప్రశ్నించారు.తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి, ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి దృష్టి మరల్చేందుకు హైడ్రా పేరుతో నాటకాలు ఆడుతోందని ఆరోపించారు. పేద ప్రజల పట్ల హైడ్రా వ్యవహరిస్తున్న తీరును ఆయన తప్పుబట్టారు. నాడు నిర్మాణాలకు అనుమతులు ఇచ్చిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగంపై చర్యలు తీసుకోవాలన్నారు.

## పెట్రోల్, డీజిల్ ధరల తగ్గింపు త్వరలో

- మొదటి పేజీ తరువాయి

తగ్గింపు సాధ్యపడుతుందని అంటున్నారు. అంతర్జాతీయ చమురుకు ప్రామాణికమైన బ్రెంట్ క్రూడ్ ఫ్యూచర్స్ బ్యారెల్ ధర మంగళవారం 70 డాలర్ల దిగువకు పడిపోయింది. 2021 డిసెంబరు తర్వాత ధర ఇంతగా తగ్గడం ఇప్పుడే. అనంతరం గల్ఫ్ ఆఫ్ మెక్సికోలో హరికేన్ కారణంగా, సరఫరా సమస్యలు తలెత్తడంతో మళ్లీ బ్యారెల్ 71-72 డాలర్ల దగ్గర ట్రేడవుతోంది. దేశీయంగా చూస్తే రెండేళ్లుగా చమురు మార్కెటింగ్ కంపెనీలు పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల్లో పెద్దగా మార్పులు చేయలేదు. పార్లమెంట్ ఎన్నికలు జరగనున్నందునే, ఈ ఏడాది ప్రారంభంలో మాత్రం లీటర్ డీజిల్, పెట్రోల్‌పై రూ.2 చొప్పున తగ్గించారు.

అంతర్జాతీయంగా చమురు ధరలు స్థిరంగా ఉంటే, సరైన సమయంలో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల తగ్గింపుపై ఇంధన కంపెనీలు నిర్ణయం తీసుకుంటాయని చమురు శాఖ కార్యదర్శి పంకజ్ జైన్ అన్నారు.

ప్రస్తుతం పెట్రోల్, డీజిల్‌పై ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు మంచి లాభాలను ఆర్జిస్తున్నాయి.

మహారాష్ట్రలో ఎన్నికల కంటే ముందే పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరలను ప్రభుత్వరంగ ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్ తగ్గించే అవకాశం ఉందని బ్రోకరేజీ సంస్థ ఎంకే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అంచనా వేస్తోంది. జులై-సెప్టెంబరులో కంపెనీల స్థూల మార్కెటింగ్ మార్జిన్ లీటర్ పెట్రోల్‌పై రూ.9.7, డీజిల్‌పై రూ.8 ఉండొచ్చని పేర్కొంది. ఏప్రిల్ జూన్‌లో ఇవి వరుసగా రూ.4.7, రూ.3.8గా ఉన్నాయి.

## సీఎం చంద్రబాబుకు లేఖ రాసిన డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ముఖ్య మంత్రి చంద్రబాబుకు నేడు లేఖ రాశారు. మంగళగిరిలోని తన నివాసాన్ని ఇకపై క్యాంపు కార్యాలయంగానూ ఉపయోగించుకుంటానని వెల్లడించారు. అందుకే, విజయ వాడలో కేటాయించిన క్యాంపు కార్యాలయాన్ని, ఫర్నిచర్, ఇతర సామగ్రి సహా వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నానని పవన్ తన లేఖలో పేర్కొన్నారు. విజయవాడలో ఎంతో విశాలమైన క్యాంపు కార్యాలయాన్ని తనకు కేటాయించడం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అయితే, ఇకపై మంగళగిరిలోని నివాసం నుంచే కార్యకలాపాలు కొనసాగించాలని నిర్ణయించుకున్నందున, విజయవాడ క్యాంపు కార్యాలయాన్ని ప్రభుత్వానికి తిరిగి అప్పగిస్తున్నానని జనసేనాని వివరణ ఇచ్చారు.

## సతీసమేతంగా ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేడు సతీసమేతంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇవాళ ఏపీ రాజధాని అమరావతి విచ్చేశారు. ఈ సందర్భంగా చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఉత్తమ్ కుమార్ దంపతులకు చంద్రబాబు హార్దికస్వాగతం పలికారు. అనంతరం, పలు అంశాలపై వారు ముచ్చటించుకున్నారు. ఈ భేటీపై ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు. ఇవాళ తన భార్య, కోదాడ ఎమ్మెల్యే పద్మావతితో కలిసి చంద్రబాబుతో సమావేశమయ్యానని వెల్లడించారు. ఇది మర్యాదపూర్వక భేటీ అని తెలిపారు. ఇటీవల ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం పట్ల, నాలుగోసారి ముఖ్యమంత్రి కావడం పట్ల చంద్రబాబును అభినందించానని ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.

## ఇంటింటికి ఇసుక డెలివరీకి 3 వేల లారీలు

- మొదటి పేజీ తరువాయి

పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఇవన్నీ జీపీఎస్ ఉన్నవి కావడంతో.. ఇసుక దారిమళ్లకుండా వినియోగదారుడి వద్దకే చేరుతుందా? లేదా అనేది నిఘా ఉంచేందుకు వీలుంటుందని గనులశాఖ వర్గాలు చెబున్నాయి.

### అనుమతి ఇచ్చాక అధికారికంగా

ఇసుక డోర్ డెలివరీకి వాహనదారులు వసూలు చేయాల్సిన ఛార్జీలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. రీచ్, స్టాక్ పాయింట్ నుంచి 10 కి.మీ.లోపు దూరమైతే.. టన్నుకు, కిలోమీటరుకు రూ.12 చొప్పున ధర నిర్ణయించాలని ప్రతిపాదిస్తున్నారు. దూరం పెరిగే కొద్దీ ధర తగ్గనుంది. గరిష్ఠంగా 40 కి.మీ. కంటే ఎక్కువ దూరముంటే టన్నుకు, కిలోమీటరుకు రూ.6 చొప్పున ధర నిర్ణయించనున్నారు. ఈ ఛార్జీలకు ప్రభుత్వం అనుమతి ఇచ్చాక అధికారికంగా ఖరారు చేయనున్నారు.

### వచ్చేవారం నుంచి ఆన్‌లైన్ బుకింగ్?

ఆన్‌లైన్‌లో ఇసుక బుకింగ్ సదుపాయాన్ని వచ్చే వారం ఆరంభించే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది. దీని కోసం ఏపీ శాండ్ మేనేజ్‌మెంట్ పోర్టల్, అదే పేరుతో యాప్‌ను గనులశాఖ సిద్ధం చేసింది. ఇందులో సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నారు. త్వరలో ఈ పోర్టల్, యాప్‌ల పనితీరును సీఎం చంద్రబాబుకు వివరించి.. ఆయన ఆమోదం తర్వాత అధికారికంగా వీటిని ఆరంభించనున్నారు. ఆన్‌లైన్‌లో బుకింగ్ తెలియని వారికి, గ్రామ, వార్డు సచివాలయాల్లో సిబ్బంది బుకింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా అన్ని జిల్లాల నుంచి కొందరు ఉద్యోగులను ఎంపికచేసి, విజయవాడ తీసుకొచ్చి ఒకరోజు మాస్టర్ శిక్షణ ఇచ్చారు. వీరు ఆయా జిల్లాల్లో మిగిలిన సిబ్బందికి శిక్షణ ఇస్తారు.

### పర్యావరణ అనుమతుల్లో జాప్యం..

నదుల్లో వరద ప్రవాహం తగ్గాక వచ్చే నెల నుంచి రీచ్‌ల్లో తవ్వకాలు జరిపి నేరుగా ఇసుక విక్రయించనున్నారు. ఇందుకు పలు రీచ్‌లను ఎంపికచేసి వాటికి పర్యావరణ అనుమతులు తీసుకోనున్నారు. పట్టా భూముల్లో తవ్వకాలకు పర్యావరణ అనుమతుల(ఈసీ) అవసరముంది. ప్రస్తుతం ఈసీలు పొందే అవకాశం లేకుండాపోయింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖ పరిధిలో పనిచేసే రాష్ట్రస్థాయి పర్యావరణ మదింపు సంస్థ (సియా) ఈ అనుమతులు ఇస్తుంది. గనులశాఖ నుంచి వచ్చే ప్రతిపాదనలను తొలుత రాష్ట్రస్థాయి ఎక్స్‌పర్ట్ అప్రైజర్ కమిటీ (ఎస్ఈఏసీ) పరిశీలిస్తుంది. ఈ కమిటీలో మైనింగ్, కాలుష్య నియంత్రణ మండలితోపాటు, వివిధ రంగాల నిపుణులు, యూనివర్సిటీల ప్రొఫెసర్లు ఉంటారు. ఎస్ఈఏసీ ఆమోదించిన తర్వాత, సియా పర్యావరణ అనుమతులు ఇస్తుంది. రాష్ట్రంలో జూన్ మాసంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. అప్పటివరకూ ఉన్న సియా, ఎస్ఈఏసీ కమిటీలు రాజీనామాలు చేశాయి. ఇప్పుడు ఈ రెండు కమిటీలను నియమిస్తే తప్ప పర్యావరణ అనుమతులు జారీ అయ్యే అవకాశం లేదని గనులశాఖ అధికారులు చెబుతున్నారు.

## సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విరాళం



**పలమనేరు సెప్టెంబర్ 12 సీకే న్యూస్:** విజయవాడలో సంభవించిన వరద బీభత్సం వలన ఇబ్బందులు పడుతున్న వరద బాధితుల సహాయార్థం, పలమనేరు సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులు, అధ్యాపకులు, యాజమాన్యం కలిసి సేకరించిన ఒక లక్ష 50 వేల రూపాయల విరాళాన్ని, ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపాలని కోరుతూ చెక్కును ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డికి కళాశాల యజమాన్యం గురువారం అందజేసింది. ఈ సందర్భంగా కళాశాల యాజమాన్య సభ్యులు ఎం వి ఆర్ రెడ్డి, ప్రమోద్, కిషోర్ లను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే ను సన్మానించిన బాస్ నాయకులు



**పలమనేరు సెప్టెంబర్ 12 సి కే న్యూస్:**పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డిని పలమనేరు బలిజ అభ్యుదయ సేవా సంఘం నాయకులు పార్టీ కార్యాలయంలో గురువారం కలసి సన్మానించారు. పలమనేరు నియోజకవర్గ బాస్ అధ్యక్షులుగా పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త సరస్వతి కేఫ్ యజమాని రూపేష్ ఎన్నిక కావడంతో, ఆ సంఘ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలసి, సన్మానించారు. భవిష్యత్ లో భర్తీ చేయనున్న నామినేటెడ్ పదవుల్లో తమ వారికి సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. పార్టీ కోసం పనిచేసిన వారితో పాటు, సేవా కార్యక్రమాలలో ముందుండే వారికి, వారివారి అర్హతలను బట్టి, నామినేటెడ్ పోస్టులలో అవకాశం కల్పించేందుకు తప్పక కృషి చేస్తానని, ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో, ఆ సంఘ నాయకులు అములు, అరుణ్, కోటేశ్వర్, శ్రీధర్, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

## బొజ్జ గణపయ్యలను దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,** కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ మండలం జగన్నాధపురం, తోగ్గూడెం, కొత్తగూడెం బస్టాండ్ సెంటర్ లో నిర్వాహకులు ఏర్పాటు చేసిన గణపయ్యలను దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రజలందరూ చక్కగా భక్తి శ్రద్ధలతో పూజించడం జరుగుతుందని, దేశ ప్రజలందరూ కుల,మత వర్గ బేధం లేకుండా ఆధ్యాత్మికంగా కలిసి సంఘటితంగా ఉండాలని మనమందరం దేశం కోసం ధర్మం కోసం పనిచేస్తూ సంస్కృతులను కాపాడుకోవాలని ఇందుకోసం ప్రతి సంవత్సరం గణేష్ నవరాత్రులు నిర్వహిస్తున్న కమిటీ కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి కరీం పాష, ఓబీసీ కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, నిర్వాహక కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిన్న సమస్య విన్నాడు నేడు పరిష్కారం చూపాడు



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికేన్యూస్ (మధు ) సెప్టెంబర్ 12** అక్రమ పౌతిని 24 గంటల్లో రద్దు చేయించి మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామప్రజలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచారు.యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామంలో గ్రామస్తులంతా భూ సమస్యతో ఇబ్బంది పడుతున్నట్లు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ని కలసి తమ సమస్యను తెలిపారు.

దీంతో బుధవారం రోజు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సికిందర్ నగర్ గ్రామంలో అధికారులు,గ్రామస్తుల మధ్య క్షేత్రస్థాయిలో భూ సమస్యకు సంబంధించిన అంశం పై విచారణ చేపట్టడం జరిగింది.ఈ అంశాన్ని ఉన్నత అధికారులకు తెలిపి వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలన్నారు.దీంతో 24గంటల్లో అధికారులు అక్రమ పౌతిని రద్దు చేయడం తో మోటకొండూరు మండలం సికిందర్ నగర్ గ్రామ ప్రజలకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అండగా నిలిచాడు.

# మానవత్వం చాటుకున్న భద్రాద్రి జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**షేక్ ఇమామ్ పీ సీ నెంబర్ ఏ ఆర్ పి సీ -1148 భద్రాచలం ఏ ఎస్ పి ఆఫీసులో గన్ మాన్ గా గత మూడు సంవత్సరాల నుండి పనిచేస్తున్నాడు. ప్రస్తుత భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ అయినా రోహిత్ రాజ్, కుమార్ గతంలో భద్రాచలం ఏఎస్పీగా ఉన్నప్పుడు వారి వద్ద గన్ మాన్ గా చేశాడు. ఇమామ్ తన పిల్లలలో షేక్ రెహమాన్ (19) మెదడు సంబంధిత వ్యాధితో బాధపడుతూ ఉండేవాడు. తనకు వచ్చే జీతంతోనే అటు కుటుంబ పోషణ ఇటు తన పిల్లోడి యొక్క వైద్య ఖర్చులను భరిస్తూ ఇబ్బంది పడుతూ ఉండేవాడు. నాడు ఒకానొక సందర్భంలో ఇతని యొక్క పరిస్థితిని తెలుసుకొని రోహిత్ రాజ్ కుమార్ ఎస్పీ నాటినుండి నేటి వరకు తనకి ఆర్థిక సాయం చేస్తూ తన మిగతా పిల్లలకి ఉన్నత విద్య కై మార్గం నిర్దేశకం చేస్తూ ఉన్నారు. తాను బదిలీపై వేరే జిల్లాకు వెళ్లిపోయిన కూడా రెహమాన్ యొక్క ఆరోగ్యం ఎలా ఉందని నిత్యం ఇమామ్ ద్వారా తెలుసుకున్నారు. నాడు ఏఎస్పీగా వెళ్లిపోయిన నేడు ఎస్పీగా తిరిగి భద్రాద్రి కొత్తగూడెం కి వచ్చిన కూడా తాను అదే మానవత దృక్పథంతో ఉండి ఇమామ్ యొక్క పిల్లగాడి ఆరోగ్య విషయంలో అంతే శ్రద్ధతో ఉండి, పోలీస్ శాఖ వారి నుండి వచ్చే భద్రత సహాయాన్ని కూడా అందించి పిల్లవాడి వైద్య ఖర్చులకు ఉపయోగపడేలాగా చేశారు. ఇమామ్ మరియు వారి కుటుంబ సభ్యులు ఎల్లవేళలా ఎస్పీకి కృతజ్ఞత భావులై ఉంటామని వారి సహాయాన్ని వారి పిల్లలకు చేసిన మార్గ నిర్దేశకాలకు వెలకట్టలేనిదిగా భావించి వారికి ధన్యవాదాలు తెలియజేసుకున్నారు. పోలీస్ శాఖలో ఉన్నత స్థితిలో ఉండి తన వద్ద పనిచేసే వారి కుటుంబ సంరక్షణకై మరియు వారికి సహాయం చేయుటలో ఎప్పుడు ముందుండే భద్రాద్రి కొత్తగూడెం ఎస్పీ రోహిత్ రాజకుమార్.

## ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం...!

- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి
- మంత్రిపొంగులేటి క్యాంపు కార్యాలయం లో సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**తిరుమలాయపాలెం / నేలకొండపల్లి :** ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి అన్నారు. ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం, నేలకొండపల్లి మండలాల చెక్కుల పంపిణీ కార్యక్రమం గురువారం జరిగింది. ఈ సందర్భంగా రెండు మండలాలకు చెందిన 37మంది లబ్ధిదారులకు రూ. 11 లక్షల 50వేలు విలువ చేసే చెక్కులను అందించారు. స్వర్ణకుమారి మాట్లాడుతూ పాలేరు నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా మంత్రి పొంగులేటి కృషి చేస్తున్నారన్నారు. పాలేరు ప్రజలకు ఏ కష్టం వచ్చినా మంత్రి పొంగులేటి శీనన్న ఆదుకుంటారని అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ, మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, నేలకొండపల్లి మార్కెట్ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మద్దుల పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జడల నగేష్ గౌడ్ , శాఖమూరి రమేష్, తాటికొండ కిరణ్, అశోక్, దూదిమట్ల వెంకట్, నాగరాజు, వెంకన్న, ఉన్నం రాజశేఖర్ తదితరులు ఉన్నారు.

## ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో గణపతి నిమజ్జనోత్సవం



**చేగుంట సెప్టెంబర్ 13 ( సీ కే)** చేగుంట మండల కేంద్రంలో 1వా, వార్డ్ లో శ్రీ లింగేశ్వర యూత్ వారు ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జన ఉత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు మంగళవాయిద్యాలతో , తుప్పిటి గుల్ల డ్యాన్సులతో ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేసేందుకు తీసుకువెళ్లారు ఈ కార్యక్రమంలో శ్రీ ,లింగేశ్వర యూత్ , కాలనీవాసులు ,పాల్గొన్నారు

## ఇంటర్నేషనల్ పోటీలలో బంగారు పధకం సాధించిన వంశీని అభినందించిన ఎంపీ బలరాం నాయక్.

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో ఆగస్టు 28 నుండి సెప్టెంబర్ 3 వరకు జరిగిన ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకం సాధించడం జరిగింది. వచ్చే నెల నాలుగవ తేదీ నుండి 13వ తేదీ వరకు సౌత్ ఆఫ్రికా సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు మోడెం వంశీ ఎంపిక అవ్వడం జరిగింది. ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో గెలుపొందిన మోడెం వంశీని, జిమ్ కోచ్ జివి రామిరెడ్డిని, జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులను, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్ అభినందించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తొందరలోనే మోడెం వంశీ ని కల్పించి, అతనిని ఆర్థికంగా ఆదుకునే విధంగా తన వంతు సహకారం అందిస్తానని మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ విక్టర్) ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టర్ మోడెం వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ద్వారక నగర్ కాలనీలో వినాయక మహోత్సవ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు.





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**భద్రాచలం ద్వారక నగర్ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇంటి వద్ద వినాయక మహోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు. ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ద్వారక నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు...ఈ కార్యక్రమంలో భీమవరపు వెంకటరెడ్డి , నరసింహారావు , ద్వారక నగర్ కాలనీ వాసులు అందరూ పాల్గొన్నారు...

## అంగన్వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ మాసం .పోషణ అభియాన్ కార్యక్రమం ప్రారంభం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 12.**యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంగన్వాడి టీచర్స్ అందరు కలిసి పోషణ మాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ సిడిపిఓ మేడం సమీరా హాజరైనారు అడిషనల్ సిడిపివో మాట్లాడుతూ . ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్ తీసుకోవాలని . బెల్లము. అటుకులు. మరమరాలు ఐరన్ కంటెంట్ ఉన్న ఫుడ్డు తో పాటు సి విటమిన్ కూడా తీసుకున్నప్పుడే ఐరన్ అనేటువంటిది అబ్జర్వ్ అవుతుందని ఈ విషయం అంగన్వాడీ టీచర్లు గమనించాలని. దీనిపైన ప్రత్యేకమైన దృష్టి సాధించాలని. అంగన్వాడి టీచర్లకు సూచించినారు .

ఈ కార్యక్రమంలో ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది పౌష్టికాహారంతో కూడుకున్నటువంటి ఫుడ్డు డిస్ప్లే చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్స్ నుంచి మెడికల్ ఆఫీసర్స్ మేడం స్వర్ణలత .

మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జ్యోతి మేడం హెచ్ ఈ ఓ వెంకటేశ్వర్లు, ఏపీఎం జానీ మియా సార్,, అండ్ ఐసిడిఎస్ సూపర్వైజర్స్ ధనమ్మ పారిజాత, ఏఎన్ఎం శ్రీలక్ష్మి, అంగన్వాడీ టీచర్స్ బత్తుల హేమలత. పబ్బు నాగమణి. మండలంలోని అంగన్వాడి టీచర్లు అందరూ పాల్గొన్నారు.

## బాధితున్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సికే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 12:**హైదారాబాద్ మలక్ పేట్ యశోద హస్పటల్లో చికిత్స పొందుతున్న యాదగిరిగుట్ట మండలం కంమటం గూడెం కమటం వెంకటయ్యని గురువారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీ మతి గొంగిడి సునీత మహేందరెడ్డి పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆమెతో పాటుపలువురు.ప్రముఖులు పాల్గొన్నారు

## సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మృతి



**సెప్టెంబర్ :12**సీపీఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి(72) కన్నుమూతఢిల్లీ ఎయిమ్స్ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ మృతి రాజ్యసభ ఎంపీగా సుదీర్ఘకాలం పనిచేసిన ఏచూరి

# జాతీయ విపత్తుగా ప్రకటించాలి.

- కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లు విడుదల చేయాలి.
- ప్రస్తుత ధరలకు అనుగుణంగా పరిహారం ఇవ్వాలి.
- దెబ్బతిన్న పంటలకు, రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు చెల్లించాలి.
- రైతులను, ప్రజలను అన్ని విధాలుగా ఆదుకోవాలి.
- కలెక్టరేట్ ధర్నాలో కూనంనేని.
- జిల్లా నలు మూలల నుండి కదలివచ్చిన సిపిఐ శ్రేణులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**మొన్న వచ్చిన వర్షాలకు పెద్ద ఎత్తున వరదలు వచ్చాయని, ఆ వరదల ధాటికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ నష్టం వాటిల్లిందని ప్రధానంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కనీవిని ఎరుగని నష్టం జరిగిందని, ఈ విపత్కర పరిస్థితిని కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎల్ ఎం కూనంనేని సాంబశివరావు అన్నారు. గురువారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ ముందు సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన కూనంనేని మాట్లాడారు. వర్షాలు, వరదల కారణంగా ఎంతో ఇబ్బంది ఎదురైందని, ఈ ప్రకృతి విపత్తుకు గురైన ప్రజలను ఆదుకునేందుకు కేంద్రం తక్షణమే రూ.10 వేల కోట్లను విడుదల చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేయాల్సి సహాయం చేస్తూనే ఉందని, నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు రూ.5644 కోట్లుగా తేలిందని, ఆ తర్వాత క్షేత్రస్థాయి పర్యటన లెక్కల ప్రకారం నష్టం రూ.6 వేల కోట్లుగా తేలిందని చెప్పారు. ఈ మొత్తాన్ని కేంద్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా ఖమ్మం జిల్లాలో మానేరు, మున్నేరు కారణంగా వేలాది ఇళ్లు నేలమట్టమయ్యాయని, ప్రజలు చాలా మంది కట్టుబట్టలతో మిగిలారని, చెప్పారు. తినేందుకు ఆహారం, తాగేందుకు మంచినీరు లేని పరిస్థితిని అక్కడి ప్రజలు ఎదుర్కున్నారని, ఏళ్ల తరబడి కట్టుకున్న వారి సౌదాలు కళ్లముందే నీటిలో కొట్టుకుపోతుంతే నిశ్చేష్టులై ప్రాణాలు కాపాడుకునేందుకు పరుగులు తీశారని, ఆఖరికి ఓ కుటంబానికి చెందిన భార్య, భర్త నీటి ప్రవాహంలో కొట్టుకుపోగా, పిల్లలు మాత్రమే మిగిలారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక భద్రాద్రి జిల్లాలో కిన్నెరసాని ప్రభావంతో పాల్వంచ మండల పరిధిలోని పలు గ్రామాలు నీట మునిగాయని, ఇల్లు, గొడ్డు, గోదా, కొట్టుకుపోయాయని చెప్పారు. అసలే పేద ప్రజలు కావడంతో ఇప్పుడు వారి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులు వేసిన పంటలు కూడా దెబ్బతిన్నాయని, రోడ్లు, కల్వర్టులు కొట్టుకు పోయాయని, రాకపోకలు నిలిచిపోయాయని చెప్పారు. సిపిఐ ఆధ్వర్యంలో వారిని తక్షణమే ఆదుకునేందుకు నిత్యవసరాలు పంపిణీ చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఎకరా పంట నష్టానికి రూ.10 వేలు, ఇళ్ల నష్టానికి రూ.16500 ఇస్తోందని, ప్రస్తుత ధరల ప్రకారం పరిహారం అందించాలని, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసి ఎకరాకు రూ.30 వేలు, ఇళ్లకు రూ.50 వేలు ఇవ్వాలని, వరదల్లో చిక్కుకుని ప్రాణాలు కోల్పోయిన వారికి రూ.10 లక్షల నష్ట పరిహారాన్ని ఇవ్వాలన్నారు. బాధితలును పరామర్శించేదుకు వచ్చిన కేంద్రమంత్రుల బృంధంగా కంటితుడుపు చర్యగా పర్యటన సాగించాలని, బాధితులకు స్పష్టమైన హామీ ఇవ్వలేదని మండిపిడ్డారు. ఏ మేరకు నష్టం జరిగింది.. ఏ స్థాయిలో ఆదుకోవాలో కూడా కేంద్రానికి స్పష్టమైన అవగాహనబిలేదని, బారేడు మాటలు మాట్లేడే కిషన్ రెడ్డి బాధ్యతను విస్మరించారని యద్దేవా చేశారు. వానా కాలానికి ముందుగానే బలహీనంగా ఉన్న రోడ్లు, భవనాల విషయంలో ముందస్తుగానే ప్రభుత్వం మేల్కొని వాటికి మర్మత్తులు చేయడం, అవసరమైతే తొలగించి కొత్తవాటి ఏర్పాటుకు పూనుకోవాలని చెప్పారు. ఈ వర్షాలు, వరదల వల్ల అనేక ప్రాంతాల్లో రోడ్లు, కల్వర్టులు, చెరువులు, కుంటలు దెబ్బతిన్నాయని తక్షణమే వాటికి శాశ్వత మరమ్మత్తులు చేయాలని, ఇళ్లు కోల్పోయిన వారికి పక్కా గృహాలు మంజూరీ చేయాలని, కిన్నెరసాని పరివాహక ప్రాంత ప్రజలకు వరదల నుండి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరను తగ్గించాలని, అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, జనాభా లెక్కలను, కులగణనను వెంటనే చేపట్టాలని, దరఖాస్తు దారులందరికీ సంక్షేమ పథకాలు మంజూరీ చేయాలని అన్నారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అదనపు కలెక్టర్ వేణుగోపాల్రావు కు సిపిఐ ప్రతినిధి బృంధం అందజేసింది. ఈ ధర్నాకు జిల్లా నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు, సానుభూతి పరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ ముఖ అరుణ వర్ణమైంది. మండుటెండలో ఎర్ర జెండాలు రెపరెపలాడాయి. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, కల్లూరి వెంకటేశ్వరరావు, సరెడ్డి పుల్లారెడ్డి, కే సారయ్య, నరాటి ప్రసాద్, చంద్రగిరి శ్రీనివాస్, మున్నా లక్ష్మీ కుమారి, ఎసిడి సలీం, రేసు ఎల్లయ్య, సలిగంటి శ్రీనివాస్, ఏపూరి బ్రహ్మం, దేవరకొండ శంకర్, మండలాల, పట్టణాల కార్యదర్శులు వాసిరెడ్డి మురళీ, వీశంశెట్టి పూర్ణచంద్రరావు, గుండెపిన్ని వెంకటేశ్వరరావు, భూక్యా ధస్రు, గుగులోత్ రామ్ చందర్, జీ రామకృష్ణ, ధర్మ, డి సుధాకర్, వాగబోయిన రమేష్, బొర్రాకేశవులు, యూసఫ్, ప్రజా సంఘాల జిల్లా బాధ్యులు కంచర్ల జమలయ్య, రత్నకుమారి, చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, వట్టికొండ మల్లిఖార్జున రావు, ఉప్పుశెట్టి రాహుల్, బండి నాగేశ్వరరావు, నాగుల్ మీరా, భూక్యా శ్రీనివాస్, పేరాల శ్రీను, జక్కుల రాములు, కోమారి హనుమంతరావు, మాచర్ల శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, యూసుఫ్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం జరపాలి

- యువత సూచనలు పాటించాలి
- సూచనలు పాటించకుంటే కఠిన చర్యలు తప్పనిసరి
- నిమజ్జన కార్యక్రమం లో మత్తు పదార్థాలు తీసుకోరాదు
- నిమజ్జనంలో కట్టెలు, బొంగులు ,వంటివి సహాయంగా వాడాలి
- నలుగురు మాత్రమే నిమజ్జనం చేయాలి
- గ్రామాలలో గజ ఈతగాళ్లు అందుబాటులో ఉండాలి
- యువతకు పలు సూచనలు ఇచ్చిన సీఐ. కే.మహేష్



**సీకే న్యూస్ ప్రతినిధి పెంట్లవెల్లి :**
పెంట్లవెల్లి మండల కేంద్రంలోని జటప్రోలు గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సుల్తానా బేగం ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం నందు యువత వినాయకుని నిమజ్జన సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు అంశంపై ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీ.ఐ. కె.మహేష్. అనంతరం సీ.ఐ ,అధికారులు మాట్లాడుతూ యువత నేటి టెక్నాలజీ ప్రకారం మత్తు పదార్థాలకు అలవాటయ్యి తమ ఆరోగ్యాలను పాడు చేసుకుంటున్నారని దాని ద్వారా తమ తమ కుటుంబాలకి నష్టం కలుగుతుందని గుర్తు చేశారు . అలాగే ప్రస్తుతం వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు జరుగుతున్నందున గ్రామ పంచాయతీ కార్యాలయం దగ్గరికి గ్రామంలో ఉన్న వినాయకుని బృందం యువకులు హాజరయ్యారు వారికి పలు సూచనలు ఇస్తూ జాగ్రత్తలు తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జన ఉత్సవాలు జరపాలని తెలిపారు. గ్రామంలో ఉన్న గజ ఈతగాళ్లకు కూడా పలు సూచనలు ఇచ్చారు గ్రామంలో నిమజ్జనం చేసేటప్పుడు యువతకు సహకరించి యువత కూడా వారికి సహకరించి ఒకరికి ఒకరు తోడుగా ఉంటూ వినాయకుని నిమజ్జన కార్యక్రమాలు పూర్తి చేయాలని గుర్తు చేశారు ఎలాంటి కొట్లాటలు మత్తు పానీయాలు తీసుకోకుండా ఉండాలని వారు పేర్కొన్నారు. వీలయితే పోలీసు సిబ్బంది కూడా వినాయకుని నిమజ్జన ప్రదేశాలకు కూడా వస్తుందని వారికి కూడా తోడుగా యువత వాలంటీర్లు గా సహకరించాలని కోరారు. ఈ విధంగా చేయడం ద్వారా ఎవరికి కూడా ఎలాంటి నష్టం జరగదని తెలిపారు పకడ్బందీగా నిమజ్జన ఉత్సవాలను జరపాలని గ్రామ అధికారులకు పెద్దలకు ఆదేశాలు ఇచ్చారు తాము కూడా అందుబాటులో ఉంటామని సూచించారు ఈ కార్యక్రమంలో పెంట్లవెల్లి మండల ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో దేవేందర్, ఆర్ఐ శివన్న గౌడ్ ,ఏఈ, గ్రామ పంచాయతీ కార్యదర్శి కౌసర్ సుల్తానా, కారొబార్ ఖాజ గ్రామ పెద్దలు, గ్రామ వినాయక యువత బృందాలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులు సమాజ చోదక శక్తులు.

- పీ డి ఎస్ యు జిల్లా కౌన్సిల్ లో వక్తలు.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**పాల్వంచ పట్టణంలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ డి ఎస్ యు) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ ని పాల్వంచ పట్టణంలో ని షాదిఖాన ఫక్షన్ హాలు (నంబూరి సీతరామరావు నగర్) నందు నిర్వహించారు.

కౌన్సిల్ కి ముందుగా జిల్లా అధ్యక్షుడు ఎ సాంబ పీ డి ఎస్ యు బిగి పిడికిలి జెండా ను ఎగురవేశారు. కౌన్సిల్ ప్రాంరంభ ఉపన్యాసం సీనియర్ జర్నలిస్ట్ ఎస్,ఎల్ ముత్యం చేశారు. నేటి సమాజంలో విద్యార్థులు సమాజ పట్ల అవగాహన కలిగి ఉండడం ఎంతో ముఖ్యమని పెరిగిపోయిన విష సంస్కృతి నేడు విద్యార్థులను తప్పుడు మార్గంలో ప్రయాణించే విధంగా చేస్తున్నాయని సమాజంలో విలువలు తగ్గి అకృత్యాలు పెరిగిపోతున్నాయి. కొందరు విద్య ను వ్యాపారంగా మార్చుకున్నారు. విద్యా వ్యాపార సరుకుగా మారిన మూలాన విద్యార్థులు ర్యాంకుల వెంట పరుగులు తీస్తూ తీవ్ర మానసిక ఒత్తిడికి లోనవుతున్నారని అందరికీ ఉచిత విద్య ప్రతి ఒక్క విద్యార్థి డిమాండ్ గా ఉండాలి. విద్యార్థులు జాతీయ ఉద్యమ నాయకులను ఆదర్శంగా తీసుకొని ప్రగతిశీల మార్గంలో విద్యార్థులు నడవవలసిన అవసరం ఎంతైనా ఉంది. నేటి బాలలు రేపటి పౌరులు అనే వాస్తవ విషయాన్ని గ్రహిస్తూ అంతరాలు, అసమానతలు లేనటువంటి నూతనత్వం వైపు విద్యార్థులు ప్రయాణించాలి. అందుకు విద్యార్థి దశ నుంచే విద్యార్థులు సరైన భావజాలాన్ని అలవర్చుకోవాలి. విద్యారంగ సమస్యల పట్ల విద్యార్థి సంఘాలు ఎన్నో పోరాటాల చేసాయి. అందుకు ఫలితంగా విద్యారంగంలో కనీస మార్పులైన జరిగాయి. ఈ క్రమంలోనే విద్యార్థి సంఘాలు సమాజాభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ప్రధాన వక్త భారత నాస్తిక సమాజం జాతీయ అధ్యక్షుడు జిడీ సారయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతి విద్యార్థిని విద్యాలయం తో పాటు తన చుట్టూ ఉన్న పరిసరాలు ప్రభావితం చేస్తాయని తన చుట్టూ ఉన్న సమాజంలో అనేక ఏళ్ల నుండి ముడత్వం పేరుకుపోయి నేటికీ మూఢనమ్మకాల పేరుతో అమాయక పేద ప్రజల పైన దాడులు జరుగుతున్నాయని వీటిని బలోపేతం చేస్తూ జాతీయ నూతన విద్యా విధానం పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యలో మూఢనమ్మకపు భావజాలాన్ని పెంచి పోషించే విధంగా తీవ్ర కృషి చేస్తుందని ఇప్పటికే గడిచిన మూడేళ్లలో విద్య కాషాయకరణ వైపు నడిపిస్తూ రాబోవు తరాలను సైన్స్ వైపు కాకుండా మూఢనమ్మకాల వైపు నడిపించే విధంగా కృషి చేస్తున్నరని అదేవిధంగా ప్రభుత్వాలు విద్యను ఉచితంగా అందించాల్సిపోయి కార్పోరేట్, ప్రైవేటు శక్తులకు అప్పగించి పేద విద్యార్థులకు అందని ద్రాక్షలా మారుస్తున్నారని చిన్నతనం నుండే విద్యార్థుల మీదల్లో మూఢత్వపు భావజాలను నింపేందుకు పాలకులు తీవ్ర కృషి చేస్తున్నారని దీనిని విద్యార్థులు వ్యతిరేకించాలని సమాజంను ప్రగతిశీల భావం వైపు నడిపించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని అందుకు ప్రతి ఒక్క విద్యార్థి కృషి చేయాలని వారు కోరారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి బాణోత్ ఊక్లా, ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర నాయకులు ఉప్పరబోయిన రాంమూర్తి, పీ వై ఎల్ జిల్లా నాయకులు పాపరావు, పి ఓ డబ్ల్యూ సుగుణ, పీ డి ఎస్ యు జిల్లా కోశాధికారి గణేష్ ప్రసంగించారు.

పీ డి ఎస్ యు నాయకులు సింధు, నవీన్, నాగబాబు, పవన్, భరత్, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ గుడి నుండి ముత్యాలమ్మ గుడి వరకు ఏడు నూతన స్తంభాలు ఏర్పాటు చేసినారు

**బోడిగే నరసింహ సహకారంతో.**



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 12.**లింగరాజుపల్లి గ్రామంలో గ్రామ దేవత దుర్గమ్మ గుడి నుండి ఎస్సీ వాళ్ళ ముత్యాలమ్మ గుడి వరకు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడిగె నరసింహ గౌడ్ సహకారంతో. ఏడు కరెంటు స్తంభాలు ఏర్పాటు చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంధమల్ల నరసింహ బొడ్డుపల్లి వెంకటేశం గంగదారి యాదయ్య బొడిగె వెంకటేశం నీళ్ల పాండు గంగదారి భాషయ పెదగొని రాజు బొడ్డుపల్లి మహేష్ పులి కృష్ణ యూత్ అధ్యక్షులు పాముకుంట్ల భాస్కర్ కదిరేణి రాజయ్య కదిరేని శీను కలిమేర కాశయ్య కలిమేర బిక్షపతి కలిమేర రాములు కలిమేర ఎల్లయ్య ఎర్ర మహేష్ కమిటీ సభ్యులు అందరు పాల్గొనడం జరిగింది

# జిల్లా పరిషత్ పల్లెర్ల పాఠశాలకు గ్రంథాలయ పుస్తకాల బహుకరణ



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :** పల్లెర్ల వాస్తవ్యులు కీ.శే.గుర్రం కమలమ్మ,, వెంకటయ్యల జ్ఞాపకార్థం వారి మనవడు శ్రీ గుర్రం సంపత్ (రైల్వే ఉద్యోగి )పాఠశాల లైబ్రరీకి సుమారుగా 60 రకాల కథల పుస్తకాలు బహుకరించారు. అదేవిధంగా పుస్తకాల కోసం అల్మరా కొనేటందుకు 5000 రూపాయల నగదు అందజేశారు . విద్యార్థులు క్రమశిక్షణతో చక్కగా చదువుకోవాలని అభిలాషించారు.విద్యార్థుల అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా గుర్రం సంపత్ గారిని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు పల్లె శంకర్ గారు శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజా చారి, పి. శేఖర్ ,జే .రవీందర్ పాల్గొన్నారు.

# వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండలం పల్లెర్ల గ్రామం ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్ వారి కుటుంబంతో కలిసి వినాయకుడికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు ఇక్కడ భక్తులు దేవుడి వద్ద భజనలు మరియు కోలాటాలు చిరుత రామాయణం తో దేవుడి దగ్గర ఆడారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంఘ పాక నరసింహ జయమ్మ కృష్ణవేణి సంఘ పాక శివయ్య ఎల్లమ్మ కొమ్ము రాజు సుచరిత మేడి శ్రీనివాస్ సింధుజ మోత్కూరు శేఖర్ శ్వేత కొమ్ము నరసింహ లక్ష్మి కొమ్ము ధర్మయ్య రంగమ్మ మోత్కూరు నరేందర్ వస్తు పుల మల్లేష్ వస్తుపుల పాపయ్య మంజుల అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం కార్యక్రమం

-పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు, నక్క ప్రసాద్, తమ్మల వెంకటేశ్వరరావు (టీవీ).



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12,**భద్రాచలం ఎంపీ కాలనీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి మహొత్సవాల్లో భాగంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవడం జరిగింది. తనంతరం ఎంపీ కాలనీ యూత్ సభ్యులు గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు గారిని మరియు పట్టణ ప్రముఖులు నక్క ప్రసాద్ గారిని తమ్మల వెంకటేశ్వరరావు( టి వి )ని సత్కరించడం జరిగింది అనంతరం ఎంపీ కాలనీలో నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం లో పాల్గొనేందుకు వచ్చిన భక్తులకు డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ ప్రముఖులు నక్క ప్రసాద్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తమ్మల వెంకటేశ్వరరావు గారు. ఎండి నవాబు. దయారం ప్రజాపతి మల్లెల లోకేష్ తదితరులు పాల్గొనడం జరిగింది గణపతి నవరాత్రి మహొత్సవమునకు సహాయ సహకారాలు అందించిన దాతలకు ఎంపీ కాలనీ యూత్ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలి.

డిపో మేనేజర్ కు వినతి పత్రం అందజేత.



సీకే న్యూస్:యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామ శాఖ ఉక్కుర్తి స్వామి ఆధ్వర్యంలో గ్రామ శాఖ తరపున యాదగిరిగుట్ట డిపో మేనేజర్ ని కలిసి బస్సు సౌకర్యం ఏర్పాటు చేయాలని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఇందుకు డిపో మేనేజర్ బస్సుల పునరుద్ధరణ కోరగా సానుకూలంగా స్పందించినారని ఉక్కుర్తి స్వామి మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో వెలివేలు గ్రామ శాఖ నుండి కాంగ్రెస్ నాయకులు యువకులు పాల్గొన్నారు

## గణేష్ మండపం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన మత్స్యగిరి కాలనీవాసులు.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు సెప్టెంబర్ 12.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా మత్స్యగిరి కాలనీలో . గణేష్ మండపం దగ్గర ఎంపీడీవో బండి జితేందర్ రెడ్డి ఝాన్సీ. అనంత ఆచార్యులు పంతులు నందిని. ఓర్సు అంజయ్య మంగ. ఓర్సు మనోజ్ శ్రావణి. కుటుంబ సభ్యులు పాల్గొని. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గణేష్ మహారాజు కి ప్రత్యేక కుంకుమార్చన మరియు హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించిన్నారు. ఈ పూజా కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్నదాన%శీ% ఏర్పాటు చేసినారు.

## దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయింది.

- బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 12, కమ్యూనిస్టు యోధుడు, సీపీఐ (ఎం) పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారం ఏచూరి మృతి దిగ్భ్రాంతి కలిగించింది బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు. దేశం ఒక ప్రజా పోరాట యోధుడిని కోల్పోయింది. విలువలు, సిద్ధాంతాల కలబోతగా తన రాజకీయ ప్రస్థానాన్ని చివరి వరకు కొనసాగించిన సీతారం ఏచూరి ఆదర్శప్రాయులు..

వారి పవిత్ర ఆత్మకు సద్గతులు ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి వైరా నియోజకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు.

## రుణమాఫీకి రేషన్ కార్డు లేని వారు కుటుంబ సభ్యుల ఆధార్లను సమర్పించాలి

- అగ్రికల్చరల్ ఆఫీసర్
- బి శ్రీనివాస్



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 12:ఇప్పటివరకు రైతు రుణమాఫీ కానీ వారు రేషన్ కార్డు లేని యెడల కుటుంబ సభ్యుల ఆధార్లను అగ్రికల్చర్ రైతు వేదికలో అధికారులకు అందజేయాలని ఏఓ ,బి శ్రీనివాస్ తెలిపారు, మండల వ్యాప్తంగా 370 మంది రైతులు ఇంకా ఫ్యామిలీ గ్రూపింగ్ చేసుకోలేదని వీలైనంత త్వరలో ఆధార్లను ఇవ్వాలని ఏఓ కోరారు

## భువనగిరి లో రేమాండ్స్ వస్త్రాల షోరూం 5 వ వార్షికోత్సవంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 12:యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని రేమండ్స్ ఎస్ జి ఎం వస్త్రాలయ షోరూం ఐదవ వార్షికోత్సవం వేడుకలో ముఖ్య అతిథిలుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోత్నక్ ప్రమోద్ కుమార్, తంగేళ్లపల్లి రవికుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ హాజరయ్యారు.ఐదవ వార్షికోత్సవం పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజలతో పాటు వివిధ ప్రాంతాల ప్రజలకు పండుగలకు శుభాకార్యములకు బ్రాండెడ్ కంపెనీ చెందిన రేమండ్స్ ఎజీఎం ఉత్పత్తుల వస్త్రాలను మరియు మహిళలకు అన్ని వర్గాల ప్రజలకు ఒకే చోట అన్ని రకాల వస్త్రాలు ఒకే షో రూమ్ లో అమ్మకాలతో ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్న యజమాన్యానికి అభినందించారు. గతంలో ఈ ప్రాంతంలో బ్రాండెడ్ కంపెనీ వస్త్రాలు కొనుగోలు కోసం హైదరాబాద్, సికింద్రాబాద్ ఇతర ప్రాంతాలకు ప్రజలు వెళ్లేవారని అలాంటి లోటును తీర్చిన యాజమాన్యం ప్రజలకు మరింతగా నాణ్యమైన సేవలు అందించి ప్రజల విశ్వాసము నమ్మకం పెంపొందించుకోవాలని వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించి ప్రజలకు సేవలు అందించాలని కోరారు. భువనగిరి పట్టణంలో మెయిన్ రోడ్ లో నిర్వహిస్తున్న పదవ షోరూం రేమండ్స్ ఎస్ జి ఎం వస్త్రాలయం పదవ బ్రాంచ్ 5వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో వస్త్ర రంగంలో వ్యాపారాన్ని విస్తరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వస్త్ర వ్యాపారి రాచమల్ల వినోద్, సోమ రామ కృష్ణ, కోక్కలకొండ శ్రీనివాస్, కే శ్రీనివాస్, పి సురేష్, గిరీష్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ వైద్యుడు మృతికి కొత్తగూడెం బార్ సంతాపం.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),.సెప్టెంబర్ 12,ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యుడు మానవసేవయే మాధవ సేవగా భావించే వ్యక్తి, రోటరీ క్లబ్ లో గవర్నర్గా అనేకమంది దివ్యాంగులకు కృత్రిమ అవయవాలు అందించి,వైద్య వృత్తిలో గొప్ప పేరు తెచ్చుకున్న ప్రముఖ వైద్యులు విజయేందర్ మరణం తీరనిలోటు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, వారి ఆత్మకు శాంతి కలగాలని గొప్ప వైద్యుని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు అక్కినేని సత్యనారాయణ తెలిపారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తోట మల్లేశ్వరరావు కార్యదర్శి ఎం ఎస్ ఆర్ రవి చంద్ర కార్యవర్గ సభ్యులు సాధిక్ పాషా,దూదిపాల రవికుమార్, ఎస్ ప్రవీణ్ కుమార్, . ప్రతిభ సీనియర్ జూనియర్,న్యాయవాదులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీవారి నిత్య ఆదాయ వివరాలు







యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 12 :యా దాద్రి లక్ష్మీ నరసింహ స్వామి వారి నిత్య ఖజానాకు గురువారం సమకూరిన ఆదాయ వివరాలు ఇలా ఉన్నాయి. ప్రధాన బుకింగ్ రూ.76. 800. %ఎ× ్రా% దర్శనాలు రూ.28.650.బ్రేక్ దర్శనాలు రూ.38 . 400, ప్రసాద విక్రయాలు రూ.4. 24.680 కళ్యాణకట్ట రూ. 25.000. అన్నదాన విరాళాలు రూ.3.12. 566 సువర్ణ పుష్పార్చన రూ. 36.780. కార్ పార్కింగ్ రూ.1 లక్ష తదితర విభాగాల నుంచి మొత్తం కలిపి రూ. 11.41.912 ఆ దాయం వచ్చినట్లు ఆలయ ఈవో భాస్కర్ రావు తెలిపారు .

## రాంపూర్ గ్రామస్తులతో ముఖాముఖి సమావేశం, స్టేషన్గన్పూర్ శాసన సభ్యులు కడియం శ్రీహరి



సీకే న్యూస్ సెప్టెంబర్ 12 హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్:సుదీర్ఘకాలం నాటి రాంపూర్ డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం.త్వరలోనే రాంపూర్ డంపింగ్ యార్డ్ తరలింపు.రాంపూర్ గ్రామ సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికే మీ వద్దకు వచ్చాను.రాంపూర్ లో అతి ప్రధానమైన సమస్య అయిన డంపింగ్ యార్డ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తానని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి స్పష్టం చేశారు. ఈ సమస్యను అసెంబ్లీలో ప్రస్తావించానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వరంగల్ , కరీంనగర్ పట్టణానికి మధ్యలో నేషనల్ హైవే సమీపంలో 100 ఎకరాల స్థలాన్ని గుర్తించి ఈ డంపింగ్ యార్డ్ తరలించేందుకు ప్రయత్నాలు మొదలవుతున్నాయని, రాంపూర్ కు వచ్చే ప్రధాన రహదారిపై భారీ వర్షాల కారణంగా నీరు నిలిచిపోతున్నాయని, ఇంజనీరింగ్ అధికారులను పంపించి కాజ్ వే లేదా బ్రిడ్జి ఏర్పాటుకు కృషి చేస్తానని, రాంపూర్ గ్రామంలో రెండు వైకుంఠధామాలను ఏర్పాటు చేస్తామన్నారు. గ్రామంలోని ప్రభుత్వ భూముల్లో ఇష్టానుసారంగా గుడిసెలు వేసుకుని ఆక్రమించుకోకుండా చూస్తానని, తహసిల్దార్ని పంపించి అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు పట్టాలు ఇస్తానని , కార్పొరేషన్ అధికారులతో మాట్లాడి మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కరిస్తారని వెల్లడించారు. మున్సిపల్, ఇంజనీరింగ్, రెవెన్యూ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమస్యలన్నీ కూడా పరిష్కరించే దిశగా కృషి చేస్తానని , రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గణపయ్య కి ప్రత్యేక పూజలు

- కుంకుమ పూజ లో పాల్గొన్న గోల్యతండా మహిళలు
- పాల్గొన్న మహిళలకు లక్కీడ్రా నిర్వహించిన గణేష్ కమిటీ
- బహుమతిని ప్రదానం చేసిన కోరం సురేందర్





సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 12, టేకులపల్లి మండలం గోల్యతండా గ్రామం లోని గణేష్ మండపం వద్ద గణేష్ నవరాత్రుల సందర్భంగా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో గణపతి కి చేసిన ప్రత్యేక పూజలలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కోరం సురేందర్ పాల్గొన్నారు. అనంతరం గౌరమ్మ కి కుంకుమ పూజ నిర్వహించారు. గోల్యతండా లోని మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు. భక్తి శ్రద్ధాలతో పూజలు నిర్వహించారు. సుమంగళి గా ఉండాలని గౌరమ్మ కి వేడుకున్నారు. కుంకుమ పూజ అనంతరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన లక్కీ డ్రా లో పాల్గొన్నారు. లక్కీ డ్రా లో గెలిచినా వారికి కోరం సురేందర్ చేతులు మీదుగా బహుమతి అందించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు బోడ మంగీలాల్, సర్దార్, గోల్యతండా గణేష్ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ మాస ఉత్సవాలు



సి కే న్యూస్ : పోషణ మాస ఉత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం ప్రాజెక్ట్ లోని కూసుమంచి మండలం నాయకన్ గూడెం సెక్టార్ లోని భగత్ వీడు తండాలో గర్భిణీ స్త్రీలు ,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పాటించాల్సిన విషయాల గురించి సెక్టార్ పరిధిలోని మహిళలతో ప్రతిజ్ఞ,అన్నప్రాసన అక్షరాభ్యాసం కార్యక్రమాలను సూపర్వైజర్ ఉమ ఆధ్వర్యంలో,నిర్వహించారు. హాజరైన తల్లులకు పోషకాహారం యొక్క ప్రాముఖ్యత గురించి సిడిపిఓ సరస్వతి వివరించారు.ముఖ్యంగా వర్షాకాలం ను దృష్టిలో ఉంచుకోని గర్భిణీ మరియు బాలింత స్త్రీలు చాలా జాగ్రత్త గా ఉండాలని స్థానిక అంగన్వాడీ టీచర్ హెల్పర్ యొక్క సలహాలు సూచనలు పాటించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో సి డి పి ఓ సరస్వతి సూపర్వైజర్ ఉమ, హెల్త్ సూపర్వైజర్ జ్యోతి ఏఎన్ఎమ్స్ ఆశా వర్కర్స్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు

# చిన్నారులలో పోషణలోప నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలి

**జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే**



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 12 :**చిన్నారులలో పోషణలోప నివారణ చర్యలు పటిష్టంగా తీసుకోవాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే. జెండగే సూచించారు.గురువారం నాడు ఆయన గుండాల మండలం అనంతారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను,మందులను, రిజిష్టర్లు భౌతికంగా ఉన్న స్టాక్ వివరాలను, పేషెంట్ల ప్రిస్క్రిప్షన్స్ పరిశీలించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సమస్యలు ఉన్నచోట ప్రత్యేకంగా జ్వర సర్వే చేపట్టాలని,వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధుల పట్ల క్షేత్రస్థాయిలో అవగాహన చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్రం డాక్టర్ యూనస్ కు సూచించారు.తరువాత అనంతారం జిల్లా పరిషత్ స్కూల్ సందర్శించి పదవ తరగతి ఫిజికల్ సబ్జెక్ట్ సంబంధించిన డిజిటల్ క్లాస్ లను చూశారు. ఎనిమిదవ తరగతి విద్యార్థులను వారి సబ్జెక్టులపై అడిగి తెలుసుకున్నారు. ప్రక్కనే పాఠశాల విద్యార్థులు, అంగన్వాడీ చిన్నారుల కోసం ఏర్పాటు చేసిన మెడికల్ అస్సెస్మెంట్ క్యాంప్ పరిశీలించారు. వయస్సుకు తగిన ఎత్తు, బరువు లేని పిల్లల పట్ల శ్రద్ధ వహించాలని, పోషణ లోప నివారణపై తల్లిదండ్రులకు అవగాహన కలిగించాలని, మెనూ ప్రకారం ఆహారం అందించాలని,తరచూ మెడికల్ పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయురాలు పునర్వసు, అంగన్వాడీ టీచర్ స్వప్నకు సూచించారు.అనంతరం కొమ్మాయిపల్లి సబ్ సెంటర్ సందర్శించి వైద్య సేవల పట్ల డాక్టర్ హైమావతిని అడిగి తెలుసుకున్నారు. పేషెంట్లతో మాట్లాడి వారికి అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. కొమ్మాయిపల్లి అంగన్వాడీ చిన్నారులతో మాట్లాడారు. చిన్నారులు పాటలు పాడారు. అల్ఫాబెట్ అప్పజెప్పడంతో కలెక్టరు సంతృప్తి వ్యక్తం చేశారు.

# వలిగొండ ఎస్సై యుగంధర్ గౌడ్ కు సన్మానం



**వలిగొండ సి కె న్యూస్ ప్రతినిధి:** వలిగొండ పోలీస్ స్టేషన్ కు ఇటీవల బదిలీపై వచ్చిన ఎస్ఐ యుగంధర్ గౌడ్ కు మండల పరిధిలోని వెలువర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిట్టల గణేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం సభ్యులు శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బత్తెపు శేఖర్, నిమ్మల శేఖర్, మారబోయిన అంజయ్య, మారబోయిన పరుశురాం, గుర్రాల రాములు, పిట్టల కుమార్, బుంగమట్ల వెంకటేష్, మారబోయిన మత్స్యగిరి, నిమ్మల ప్రసాద్, చెవ్వ నాగరాజు, నిమ్మల సురేష్, నిమ్మల నవీన్, చెవ్వ శివ, బొల్లెబోయిన వంశీ తదితరులు పాల్గొన్నారు.

# స్వర భారతి రజతోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య





**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కే న్యూస్ (మధు ) సెప్టెంబర్ 12**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలోని స్వర భారతి రజతోత్సవంలో గురువారం రోజు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు.

స్వర భారతి,పిలుపు,సంస్థ సభ్యులు నిర్వాహకులు, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి ఘన స్వాగతం పలికారు,ఈ కార్యక్రమంలో ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం స్వర భారతి పిలుపు సంస్థ వారు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గారికి శాలువతో సన్మానం చేసి స్వరభారతి 25 సంవత్సరాల దీపికను ఆవిష్కరించారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ స్వరభారతి సంస్థకు ప్రభుత్వం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామన్నారు,మహిళా అంటేనే ఒక శక్తిని అన్నారు,మహిళలు అనుకుంటే దేనినైనా సాధిస్తారని అన్నారు. మహిళలు వారి కాళ్ళ మీద వారు నిలబడి కుటుంబాన్ని పోషించే స్థితికి రావాలన్నారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఏ పథకం తీసుకున్న మొదటగా మహిళల సంబంధించిన పథకాలు అమలు చేశారని అన్నారు. ఈ ప్రభుత్వం ద్వారా ఇప్పటికీ మహిళలు ఉచిత బస్సు సౌకర్యాన్ని వినియోగించుకుంటున్నారని తెలిపారు.

ఈ ప్రభుత్వం ద్వారా మహిళా సంఘాలకు స్వయం శక్తి,సంఘాలకు రుణాలు అందిస్తామన్నారు.ఈ స్వర భారతి మధ్య,పేద తరగతి మహిళల జీవితాల్లో గణనీయమైన మార్పును దోహదం చేస్తుందన్నారు. మహిళలలో సమిష్టితత్వం భాగస్వామ్యం పెంపుదల పాలన సామర్థ్యాలను ప్రోత్సహించడం, ఆర్థిక స్వేచ్ఛపై దృష్టి పెట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఈ సంస్థ ద్వారా పరస్పర సహాయ సహకారాలను అందించుకోవడం పొదుపు పరపతి ద్వారా ఆర్థిక స్వలంబన సాధించడం మహిళల సమస్యలను గుర్తించడం పరిష్కారం కోసం ప్రయత్నించడం లాంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

# విద్యానగర్ లోని గణపతికి మహిళలచే కుంకుమార్చన



**చౌటుప్పల్. సి కె న్యూస్ ప్రతినిధి:**
చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధి విద్యానగర్ కాలనీలో విద్యానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రతిష్టించిన వినాయక మండపం వద్ద కాలనీ మహిళా భక్తులు గురువారం కుంకుమార్చన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు ముత్యాల రామ నర్సమ్మ, బొడ్డు నిర్మల, సంధ్య, ముట్కులోజు నీరజ, వనం మమత, బొబ్బిళ్ళ సుజాత,మీసం నిర్మల, దాడి పద్మ, దాసోజు సంధ్య, కొంపెల్లి లక్ష్మి, బైరు మహేశ్వరి, దండం నవనీత, కోహెడ పారిజాత, కాట్రగడ్డ ఝాన్సీ,నల్లమాస కృష్ణవేణి, వైరు మౌనిక, లంకల రాణి,వీరమల్ల విజయలక్ష్మి, అశ్విని, ఆరే వనిత, వై ప్రమీల, డి అనిత, కాలనీ మహిళా భక్తులు, వినాయక అసోసియేషన్ అధ్యక్షులు దాసోజు సంపూర్ణాచారి, కార్యదర్శి సత్తిరెడ్డి, కోశాధికారి కోయాడ వెంకన్న గౌడ్, విద్యానగర్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు మండలోజు సుభాచారి, కార్యదర్శి ముత్యాల హనుమంత రెడ్డి,కోశాధికారి వనం రాజు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన రాష్ట్ర టీం





**సి కే న్యూస్ సెప్టెంబర్ 12 :**ఖమ్మం జిల్లా,తిరుమలాయపాలెం ప్రాజెక్ట్ కుసుమంచి మండలం లోని నాయకన్ గూడెం సెక్టార్ లోని మంగల్ తాండ 2 అంగన్వాడీ సెంటర్ మరియు పాలేరు సెక్టార్ లోని భిక్యు తాండ అంగన్వాడీ కేంద్రాలను స్టేట్ టీం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సెంటర్లలో ని విద్యార్థుల హాజరు పట్టిక ,సామ్,మ్యామ్,పిల్లల బరువులు,బాలామృతం ప్లస్, కొత్త పాఠ్య ప్రణాళిక ,తరగతి గది నిర్వహణ తీరును తనిఖీ చేయడం జరిగింది పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పంపిణీ గురించి అదేవిధంగా అంగన్వాడీ టీచర్ యొక్క పనితీరు అంగన్వాడి సరుకుల నిల్వలు తనిఖీ చేయడం జరిగింది . స్టేట్ టీం లో,, సి డి పి ఓ జ్యోతి ,సూపర్వైజర్ విజయలక్ష్మి ఉన్నారు.ఈ కార్యక్రమానికి తిరుమలయపాలెం ప్రాజెక్ట్ సి డి పి ఓ సరస్వతి, కుసుమంచి మండల సూపర్వైజర్స్ హాజరైయ్యారు..

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



**చౌటుప్పల్. సి కె న్యూస్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 30 కోట్ల రూపాయల రుణమాఫీ చేసినందుకు చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గురువారం చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి, చేనేత కార్మిక శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చిత్రపటాలకు మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు,మాజీ ఆప్కో డైరెక్టర్ గర్దాసు బాలయ్య, చేనేత కార్మికులు పాలాభిషేకం చేశారు. చేనేత రుణమాఫీ చేసిన ముఖ్యమంత్రి కి, సహకరించిన మంత్రికి, ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుర్వి నరసింహ గౌడ్,మోగు దాల రమేష్ గౌడ్,బొబ్బిళ్ళ మురళి,కొయ్యడ సైదులు గౌడ్, గుర్రం నరసింహ, గోశిక రవి, గోశిక నరసింహ, మిర్యాల గోవర్ధన్, గడ్డం జయశంకర్, చేనేత కార్మిక సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దీపాల తో ఓం, శివలింగం, సౌసిక్ అలంకరణ

**సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి ,సెప్టెంబర్ 12,**
టేకులపల్లి మండలం కేంద్రం లోని బోడు ఎక్స్ రోడ్ సెంటర్ లోని మండపం వద్ద గణేష్ ఉత్సవ కమిటీ ఎక్స్ రోడ్ టేకులపల్లి ఆధ్వర్యంలో గణపతి కి ఘనంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గణేష్ నవరాత్రుల సందర్భంగా మహిళలు భక్తి శ్రద్దాలతో పూజలు చేశారు. ఆరవ రోజు 1116 దీపాల తో ఓం, శివలింగం, సౌసిక్ అలంకరణ చేయడం విశేషం. గురువారం బోడు ఎక్స్ రోడ్ లో కనుల పండగ గా దీపల శివలింగం దర్శనం విశేషం



# సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేయాలి...



**జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే**

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 12:**సెప్టెంబర్ 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవ ఏర్పాట్లను పక్కాగా చేయాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.గురువారం నాడు కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో ఈనెల 17 న నిర్వహించబోయే తెలంగాణ ప్రజా పాలన దినోత్సవలి ఏర్పాట్లను ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం నిర్వహించబడుతుందని, ఉదయం 10.00 గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జాతీయ పతాకావిష్కరణ గావిస్తారని తెలిపారు. సంబంధిత అన్ని శాఖలు సమన్వయంతో ఏర్పాట్లను నిర్వహించాలని ఆదేశించారు.కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కే.గంగాధర్, అడిషనల్ డీ.సీ.పీ. లక్ష్మినారాయణ, భువనగిరి రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, ఏ.సీ.పీ. రవి కిరణ్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక


# మళ్లీ మొదటికొచ్చిన మణిపూర్


కుకీ, మెయితీ తెగల మధ్య చోటు చేసుకున్న ఘర్షణలు కాస్తా గతేడాది ఈశాన్య రాష్ట్రమైన మణిపూర్‌ను ఏ విధంగా రణరంగంగా మార్చాయో అందరికీ తెలిసిందే. వందల మంది ప్రాణాలు కోల్పోగా.. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. ఎన్నో దారుణ ఘటనలు చోటు చేసుకున్నాయి. అయితే గత కొంత కాలంగా మణిపూర్‌లో డ్రోన్ దాడులు సంచలనం సృష్టించగా.. తాజాగా జరిగిన ఓ ఘటన మళ్లీ హింసాత్మక ఘటనలకు ఆజ్యం పోశాయి. తాజాగా జిరిబం జిల్లాలో శనివారం ఇరువర్గాల మధ్య చోటు చేసుకున్న కాల్పుల్లో మొత్తం ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. గత వారం రోజులుగా మణిపూర్‌లో హింస చెలరేగుతుండటం మరోసారి తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.జిరిబం జిల్లాకు సమీపంలో ఉన్న ఓ ఇంట్లో చొరబడిన మిలిటెంట్లు.. గాఢనిద్రలో ఉన్న ఓ వ్యక్తిని కాల్చి చంపేశారు. అనంతరం విషయం తెలుసుకుని పోలీసులు రంగంలోకి దిగారు. దీంతో ఇరు వర్గాల మధ్య భీకర కాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో ముగ్గురు మిలిటెంట్లతో పాటు ఓ సాధారణ పౌరుడు చనిపోయినట్లు అధికారులు తెలిపారు. మరోవైపు.. చురాచాంద్‌పూర్‌లో మిలిటెంట్లకు చెందిన 3 బంకర్లను భద్రతా బలగాలు ధ్వంసం చేశాయి. ఇక ఇటీవల బిష్ణుపూర్ జిల్లాలో రాకెట్ దాడులను చురాచాంద్‌పూర్ నుంచే చేపట్టినట్లు తెలుస్తోంది.కొత్త తరహా దాడులతో రెచ్చిపోతున్నారు కుకీ తీవ్రవాదులు . డ్రోన్లు , రాకెట్ దాడులతో రాజధాని ఇంఫాల్ లోని ప్రముఖ నాయకుల ఇళ్లను వాళ్లు టార్గెట్ చేయడం తీవ్ర కలకలం రేపింది. వెంటనే అప్రమత్తమైన సైన్యం యాంటీ డ్రోన్ వ్యవస్థను కూడా ఏర్పాటు చేసింది. కేంద్రం మణిపూర్‌లో తాజా పరిస్థితిపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం నుంచి నివేదికలు తెప్పించుకుంటోంది. డ్రోన్లు , రాకెట్‌లను వాళ్లు ప్రయోగించడం తీవ్ర కలకలం రేపుతోంది. కుకీ, మెయితీ తెగల మధ్య చోటు చేసుకున్న ఘర్షణల కారణంగా మణిపూర్‌లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. వేలాదిమంది నిరాశ్రయులయ్యారు. డ్రోన్ దాడులకు కుకీ తీవ్రవాదులే కారణమని మెయితీ వర్గం ఆరోపిస్తోంది. సరిగ్గా పదహారు నెలల క్రితం మణిపూర్ మంటల్లో రగిలిపోయింది. గతేడాది మే 3న చెలరేగిన అల్లర్లు దాదాపు సంవత్సరం పాటు తీవ్రమైన ఆందోళనకు కారణమయ్యాయి. కొన్ని రోజులు ఈ పరిస్థితులు కాస్త సద్దుమణిగాయని అనుకుంటున్న తరుణంలో.. మణిపూర్ అంతర్యుద్ధం కాస్తా యుద్ధంగా మారుతున్నట్లు కనిపిస్తోంది. ఉక్రెయిన్-రష్యా, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంలో మాదిరి డ్రోన్లతో రాకెట్ దాడులకు తెగబడుతున్నారు మిలిటెంట్లు. ఇంఫాల్ వెస్ట్ జిల్లాకు సమీపంలోని రెండు ప్రదేశాల్లో జనావాసాలపై బాంబులు వేయడానికి ఉగ్రవాదులు డ్రోన్‌లను ఉపయోగించారు. ఈ పరిస్థితుల్లో ఆ ప్రాంతంలో రాత్రుళ్లు అందరూ లైట్లు ఆఫ్ చేసుకుంటున్నారు. ప్రస్తుతం మణిపూర్‌లోని బిష్ణుపూర్, ఇంఫాల్ తూర్పు జిల్లాల శివార్లలోని నివాసితులు డ్రోన్‌ల దాడులకు భయపడుతూ బతుకుతున్నారు. సెప్టెంబర్ 6న బిష్ణుపూర్ జిల్లాలో మిలిటెంటు లాంగ్ రేంజ్ రాకెట్‌లను మోహరించారు. మణిపూర్ మొదటి ముఖ్యమంత్రి మైరెంబమ్ కోయిరెంగ్ నివాసంపై రాకెట్ దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో ఒక సీనియర్ సిటిజన్ ప్రాణాలు కోల్పోగా.. బిష్ణుపూర్ జిల్లా మొయిరాంగ్ ఖోయిరు లైకైలో ఆరుగురు పౌరులు గాయపడ్డారు.కొండ ప్రాంతాల్లో కూంబింగ్ నిర్వహించేందుకు పోలీసు బృందాలు, అదనపు భద్రతా బలగాలు రంగంలోకి దిగాయి. ముల్సాంగ్ గ్రామంలో రెండు బంకర్‌లు, చురచంద్‌పూర్‌లోని లైకా ముల్సౌ గ్రామంలో ఒక బంకర్‌ను భద్రతా బలగాలు ధ్వంసం చేసినట్లు తెలుస్తోంది. అక్కడ ఎస్పీతో సహా బిష్ణుపూర్ జిల్లా పోలీసు బృందాలు అనుమానిత కుకీ మిలిటెంట్లు కాల్పులు జరిపిన ప్రాంతానికి చేరుకున్నాయి. అయితే, పోలీసు బృందం గట్టిగా ప్రతిఘటించి దాడిని తిప్పికొట్టినట్లు అధికారులు చెబుతున్నారు. డ్రోన్లతో జరిగే దాడులను అడ్డుకోడానికి భారత వైమానిక పెట్రోలింగ్‌కి చెందిన మిలటరీ హెలికాప్టర్‌ను మోహరించారు. శాంతిభద్రతలను పరిశీలించేందుకు ఉన్నత స్థాయి భద్రతా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్న అధికారులు, ఎలాంటి ఆకస్మిక పరిస్థితులు తలెత్తినా స్పందించేందుకు అవసరమైన ప్రత్యేక బలగాలను సిద్ధం చేస్తున్నారు.మణిపూర్‌లో భారీ మిలిటెంట్ సమూహాల కదలికలపై నిఘా ఉంచడానికి భద్రతా బలగాలు హై అలర్ట్‌ను ప్రకటించాయి. బిష్ణుపూర్ జిల్లాలో, ఆకాశంలోకి లైటింగ్ రౌండ్లు కాల్పులు జరుపుతున్నారు. యుద్ధాన్ని తలపించే ఈ పరిస్థితికి ప్రజలు భయాందోళనలకు గురౌతున్నారు. ఈ గందరగోళం మధ్య భద్రతా బలగాలు కాల్పులు జరిపారా లేదంటే మిలిటెంట్లు కాల్పులు జరుపుతున్నారో తెలియక ప్రజలంతా బిక్కు బిక్కుమంటున్నారు. మరోవైపు, భద్రతా బలగాలు మిలిటెంట్ల బంకర్లను ధ్వంసం చేయడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. అయితే, మణిపూర్‌లో డ్రోన్ ఆయుధాన్ని ఉపయోగించిన మొదటి సంఘటన సెప్టెంబర్ 1న ఇంఫాల్ పశ్చిమ జిల్లా కౌత్రుక్ గ్రామంలో జరిగింది. ఈ దాడిలో మిలిటెంట్లు తుపాకులు కూడా ఉపయోగించినట్లు తెలుస్తోంది. ఈ దాడుల్లో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో తొమ్మిది మంది గాయపడ్డారు. ఆ తర్వాత రోజు, దాదాపు మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న సెంజామ్ చిరాంగ్‌లో మరో డ్రోన్ దాడి జరగ్గా ఇందులో ముగ్గురు వ్యక్తులు గాయపడ్డారు. ఇలా వరుస దాడులతో మణిపూర్ యుద్ధ వాతావరణాన్ని తలపిస్తోంది. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.అయితే, మణిపూర్‌లో డ్రోన్లు ఎగరడం ఇటీవల కాలం షారామామూలు అయ్యింది. కుకీ-జో తెగలు, మెజారిటీ మైతేయిల మధ్య గతేడాది వివాదం మొదలైనప్పటి నుండీ కెమేరా డ్రోన్లు ఎగురుతుండటం కనిపిస్తూనే ఉంది. ఆయా ప్రాంతాల్లో పరిస్థితులను సమీక్షించడానికి అధికారులతో పాటు.. యూట్యూబర్లు కూడా డ్రోన్ కెమేరాలను వినియోగిస్తున్నారు. భద్రతా దళాల నిఘా డ్రోన్లు కూడా తిరుగుతూనే ఉన్నాయి. అయితే, ఇప్పుడు డ్రోన్లతో లాంగ్ రేంజ్ రాకెట్లతో గ్రెనేడ్లను వదలడం ఆందోళన కలిగిస్తోంది. కుకీ చొరబాటుదార్లు వీటిని ప్రయోగిస్తున్నారని పోలీసులు అనుమానిస్తున్నారు. కుకీ తెగలు నివాసముండే ప్రాంతాల నుండి ఈ డ్రోన్లు వస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. అయితే, ఇవి నిజంగానే కుకీ మిలిటెంట్లు పంపిస్తున్నరా లేదంటే దీని వెనుక బయటి శక్తులు కుట్ర దాగుందా అనేది అర్థం కావట్లేదు.మైతేయి తెగకు రిజర్వేషన్లు కల్పిస్తూ మణిపూర్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో ఏడాది క్రితం మణిపూర్‌లో హింస రాజుకుంది. అనాలోచితంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి తోడు.. చారిత్రిక శత్రుత్వం తోడయ్యి.. వందల మంది ప్రాణాలను బలిగొన్న ఈ హింస 2023 మే 3న మొదలైయ్యింది. స్విట్జర్లాండ్ ఆఫ్ ఇండియాగా పేరుపొందిన మణిపూర్ సెగలు యావత్ దేశాన్ని కలవరానికి గురిచేశాయి. అలాంటి ఆందోళనల మధ్య ఇప్పుడు డ్రోన్ల దాడులు మణిపూర్‌లో మరింత హింసకు దారితీస్తాయనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అందులోనూ, డ్రోన్ల ద్వారా బాంబులు వేయడాన్ని దాటేసి.. డ్రోన్లతో రాకెట్‌లను ప్రయోగించడమంటే.. అది ఆధునిక మిలటరీ పరికరాలు, సాయం లేనిదే సాధ్యం కాదంటున్నారు భద్రతాదళాలు. నిజానికి, ఈ డ్రోన్ల దాడుల గురించి కొన్ని రోజులుగా అనుమానాలు వ్యక్తమవుతూనే ఉననాయి. గత నవంబర్‌లో ఇంఫాల్ విమానాశ్రయం వద్ద భారీ డ్రోన్ ఒకటి ఎగురుతున్నట్లు గుర్తించారు. దీని కోసం ఏకంగా రాఫెల్ యుద్ధ విమానాన్ని కూడా రంగంలోకి దించారు.అయితే, ఇంత ఆధునిక డ్రోన్లను స్థానికంగా తయారుచేస్తున్నట్లు కూడా అనుమానాలు లేకపోలేదు. ఇటీవల డ్రోన్ల తయారీకి అవసరమైన పరికరాలతో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తిని అసోం స్పెషల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మణిపూర్‌లో తీవ్రవాద బృందాలకు చేరవేయడానికే వాటిని ఆ వ్యక్తి కొనుగోలు చేసాడని పోలీసులు అనుమానించారు. అది జరిగిన కొన్ని రోజులకే? అత్యాధునిక టెక్నాలజీ డ్రోన్‌లకు వాడే బ్యాటరీలతో మణిపూర్‌లోకి ఎంటర్ అయిన ఓ వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే, ఈ బ్యాటరీలను సినిమా నిర్మాణంలో వినియోగించడానికి తీసుకొస్తున్నట్లు సినీ నిర్మాతల సంఘం వెల్లడించింది. అతని అరెస్ట్‌ను ఖండించింది. అయితే, ఇలాంటి డ్రోన్ టెక్నాలజీ మణిపూర్‌లోకి రావడం అల్లర్లలో ఉగ్రవాద శక్తుల ప్రాభల్యాన్ని పెంచుతుందనడానికి సూచనగా పోలీసులు పరిగణిస్తున్నారు. దీని వెనుక బయటి శక్తుల హస్తం కూడా ఉందనే అనుమానాలను వ్యక్తం చేస్తున్నారు.

# ఏఐతో వైద్య రంగంలో అద్భుతాలు.. వేగంగా వ్యాధి నిర్ధారణ, చికిత్సలు

- క్లిష్టమైన డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు
- మానవ పరమైన తప్పిదాలకు చెక్
- వైద్యుల పని సులభతరం
- దీంతో రోగులకు మెరుగైన వైద్య సూచనలు
- రోగి ఇంటి నుంచే చికిత్సలకు వెసులుబాటు
- వేగంగా నూతన ఔషధాల పరిశోధన







మనిషి తన మేధస్సుతో (ఇంటెలిజెన్స్) నాటి నుంచి నేటి వరకు ఎంతో పురోగతి సాధించగా, ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఏఐ) ప్రపంచాన్ని మరింత ఆధునికత వైపు తీసుకెళ్లనుంది. ఎన్నో రంగాల్లో కృత్రిమ మేధ అనివార్యం కాగా, ముఖ్యంగా వైద్యం, ఆరోగ్య సంరక్షణ రంగాన్ని ఇది కొత్త పుంతలు తొక్కించనుంది. రోగుల సంక్షేమం, వ్యాధి నిర్ధారణ పరీక్షలు, చికిత్స ఇలా మొత్తంగా ఆరోగ్య నిర్వహణను వేగవంతం, సమర్థవంతంగా మార్చడమే కాదు, సులభతరం చేయనుంది. ఆరోగ్య సంరక్షణ, వైద్య సేవల్లో ఏఐ ఏ విధమైన మార్పులు తీసుకురానుందనే విషయాన్ని గమనించినట్టయితే..

**వ్యాధి నిర్ధారణ పరీక్షలు/కచ్చితమైన చికిత్సలు**

ఒక ల్యాబ్ టెక్నీషియన్ ఒక రోజులో కొన్ని నమూనాలనే పరీక్షించగలడు. కానీ, ఏఐ ఆధారిత మెషిన్లు తక్కువ సమయంలోనే వేలాది పరీక్షలు నిర్వహించగలవు. దీనివల్ల ఫలితాల్లోనూ కచ్చితత్వం పెరుగుతుంది. ఇదంతా ప్రోగ్రామింగ్ పైనే ఆధారపడి ఉంటుంది. ఒక వైద్యుడు ఒక రోగి కోసం మహా అయితే కొన్ని నిమిషాలే కేటాయించగలడు. రోజువారీగా ఉండే రోగుల రద్దీపైనే ఎంత సమయం వెచ్చించడం అన్నది ఆధారపడి ఉంటుంది.

క్లిష్టమైన ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యులు ఎన్నో పరీక్షలు రాస్తుంటారు. అవి చేయించుకుని రిపోర్టులు తీసుకెళ్లి ఇస్తే వాటిని వివరంగా చూసే తీరిక వారికి ఉండదు. వేగంగా పేజీలు తిప్పేసి మందులు రాసి పంపిస్తుంటారు. దీనివల్ల అన్ని సందర్భాల్లోనూ సమస్యలు వెంటనే నయం అవుతాయన్న గ్యారంటీ ఉండదు. కానీ ఏఐ దీన్ని మరింత సమర్థవంతంగా మార్చగలదు. ఒక రోగికి సంబంధించి ఇమేజ్ లు, రికార్డులు అన్నింటినీ ఏఐ పరిశీలించి ఒక చక్కని నివేదిక ఇవ్వగలదు. ఎక్స్ రే, ఎంఆర్ఐ, స్కాన్, సీటీ స్కాన్ ఇమేజ్ లను మనుషులతో పోలిస్తే ఏఐ మరింత కచ్చితంగా విశ్లేషించగలదు. దీనివల్ల మానవ తప్పిదాలను నివారించొచ్చు. ఇమేజ్ ల ఆధారంగా రోగికి ఉన్న సమస్యపై ఏఐ ఇచ్చిన నివేదికను రేడియాలజిస్టులు, ఇతర స్పెషలిస్ట్ వైద్యులు సులభంగా అర్థం చేసుకోగలరు. అవసరమైతే వారు కూడా మరోసారి వేగంగా ఇమేజ్ ను పరిశీలించగలరు. సమయం ఆదాకు తోడు కచ్చితత్వం ఇందులో సాధ్యపడుతుంది.

ఇప్పుడు చాట్ జీపీటీ ఏం చేస్తుందో చూస్తున్నారుగా.. ఏది అడిగినా దాదాపు చక్కని సమాచారాన్ని వేగంగా మన ముందు ఉంచుతోంది. ఆ సమాచారం అంతా కూడా నెట్ పేజీల నుంచే తెస్తోంది. అలాగే, వ్యాధి నిర్ధారణలోనూ ఒక రోగికి సంబంధించిన రికార్డులను ఏఐ టెక్నాలజీ అద్భుతంగా విశ్లేషించి, వేగంగా నివేదిక ఇవ్వగలదు. ఈ నివేదిక ఆధారంగా రోగికి ఎలాంటి చికిత్స అవసరమో డాక్టర్ సులభంగా నిర్ణయించి సూచించగలరు. అప్పుడు డాక్టర్లు, రోగుల సమయం కూడా ఆదా అవుతుంది. వైద్యులపై పని భారం తగ్గుతుంది. దాంతో వారు రోగుల సంరక్షణపై మరింత సమయం వెచ్చించగలరు. మెరుగైన వైద్యానికి వీలు పడుతుంది.

రోగికి సరైన ఔషధాలు సూచించడం చికిత్సలో అత్యంత కీలకమైన అంశం అవుతుంది. ఏఐ దీన్ని మరింత మెరుగుపరుస్తుంది. రోగి జన్యువులు, జీవనశైలి విధానం, వ్యాధి నిర్ధారణ పరీక్షల సమాచారం వీటన్నింటినీ ఏఐ విశ్లేషిస్తుంది. దీంతో విడిగా ఒక్కో రోగికి అనుకూలమైన, సమర్థవంతమైన చికిత్స అందించడం సాధ్యపడుతుంది. రోగి డేటా ఆధారంగా భవిష్యత్తులో రాబోయే ఆరోగ్య సమస్యలను కూడా ఏఐ టెక్నాలజీ ముందే గుర్తించగలదు. దీంతో వాటి నివారణపై దృష్టి పెట్టడం వీలవుతుంది.

**ఔషధ పరిశోధన వేగవంతం**

ఒక కొత్త ఔషధాన్ని పరిశోధించి మార్కెట్లోకి తీసుకురావాలంటే కనీసం పదేళ్లు పడుతుంది. ఏఐ దీన్ని మరింత వేగవంతం చేయగలదు. క్లిష్టమైన బయోలాజికల్ డేటాను ఏఐ సులభంగా విశ్లేషించగలదు. అది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కనుక మనిషికి ఉండే పరిమితులు ఉండవు. తప్పులను దాదాపు నివారించొచ్చు. ప్రభావవంతమైన ఔషధాలను గుర్తించగలదు. వాటి సామర్థ్యాన్ని తేల్చగలదు. దీనివల్ల తక్కువ సమయంలోనే సమర్థవంతమైన నూతన ఔషధాలను తీసుకురావడం వీలు పడుతుంది. దీనివల్ల ఎంతో ఖర్చు ఆదా అవుతుంది. ముఖ్యంగా క్లినికల్ ట్రయల్స్ లో డేటా పరంగా ఏఐ ఎంతో ఉపయోగపడుతుంది. ఔషధ పరీక్షల్లో డేటాకు చాలా ప్రాధాన్యం ఉంటుంది. అంతేకాదు ఒక ఔషధానికి సంబంధించి వేలు, లక్షలాది పేజీల డేటా ఉంటుంది. దీన్ని కచ్చితత్వంతో విశ్లేషించడం మనుషుల కంటే ఈ టెక్నాలజీయే సమర్థవంతంగా, వేగంగా చేయగలదు.

**టెలీ హెల్త్**

ఏఐ వల్ల మరో సౌలభ్యం ప్రతిదానికీ రోగి వైద్యుడి వరకు వెళ్లాల్సిన అవసరం తప్పుతుంది. రోగి తాను ఉన్న చోట నుంచే ఈ టెక్నాలజీ సాయంతో వైద్యుడి సలహా, సూచనలు పొందొచ్చు. టెలీ హెల్త్ రూపంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఈ సేవలను ఏఐ మరింత మెరుగుపరుస్తుంది. వేగవంతం చేస్తుంది. రోగి ఎక్కడున్నా, అతడికి సంబంధించిన తాజా సమాచారం ఏఐ ఆధారిత హెల్త్ గ్యాడ్జెట్ల (పరికరాలు) సాయంతో వైద్యుడికి చేరవేయగలదు. బ్లడ్ షుగర్, బీపీ, ఆక్సిజన్, హృదయ స్పందనలు తదితర ప్యారా మీటర్లు ఎలా ఉన్నదీ వైద్యులకు ఏఐ ఎప్పటికప్పుడు తాజా సమాచారం ఇస్తుంది. దాంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యుడు సూచిస్తాడు. ముఖ్యంగా వైద్య సేవలు అంతగా అందుబాటులో లేని మారుమూల ప్రాంతాలకు ఇది ఎక్కువ ఉపయోగకరం. మెరుగైన వైద్య సేవలను వేగంగా అందించడంలో సాయపడుతుంది. కొన్ని సర్జరీల తర్వాత రోగులు కోలుకోవడాన్ని ఏఐ టెక్నాలజీతో పర్యవేక్షించొచ్చు. గాయపడిన వారు, వైకల్యంతో బాధపడే వారు చికిత్సతో పొందుతున్న ఫలితాలను వైద్యులు రిమోట్ గా విశ్లేషించడం సాధ్యపడుతుంది.

**నిర్వహణ సులభతరం**

వైద్యుల అపాయింట్ మెంట్, పేషెంట్ రికార్డుల నిర్వహణ, బీమా క్లెయిమ్ ల వ్యవహారాలు చూడడాన్ని ఏఐ చేయగలదు. దీనివల్ల విలువైన మానవ వనరులను ఆదా చేసుకోవచ్చు. దీనివల్ల ఖర్చు కూడా తగ్గుతుంది.

**వైద్య విద్య కొత్త పుంతలు**

వైద్య విద్యలో ప్రాక్టికల్స్ కు ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది. ఏఐ దీన్ని నవీకరించగలదు. మెడికల్ కోర్సులు చేసే అభ్యర్థులకు నేర్చుకోవడాన్ని సులభతరం చేస్తుంది. వర్చువల్ రియాలిటీ, ఆగ్మెంటెడ్ రియాలిటీ ఇందుకు సాయపడతాయి.

ఇవి కాకుండా వైద్య రంగంలో సరఫరా వ్యవస్థ ఎంతో కీలకమైనది. కరోనా వచ్చినప్పుడు సప్లయ్ చైన్ లో సమస్యలను చూశాం. కానీ, ఏఐ టెక్నాలజీ విరివిగా అందుబాటులోకి వస్తే సప్లయ్ చైన్ మరింత బలపడుతుంది. ఔషధాలు, ఉపకరణాలు తదితర ఇన్వెంటరీ నిర్వహణ, అసలు డిమాండ్ ఎంత మేర ఉంది, దానికి తగ్గట్టు వేగంగా సరఫరా ఎలా చేయాలి? అనేది ఏఐతో సులభతరం అవుతుంది. దీనివల్ల సమయం, ఖర్చు ఆదా అవుతుంది. వైద్య రంగంలో వస్తున్న మార్పులు, కొత్త వ్యాధులు ప్రబలడం తదితర సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరిస్తూ, విశ్లేషిస్తూ ముందస్తు నివారణ చర్యలను సైతం ఏఐ సూచించగలదు.

# అడవిలో బన్నీ, రష్మిక..తగ్గేదేలే!



తెల్లటి మోనోకినిలో సోనాలి రౌత్ సిజిల్స్



అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వస్తున్న ప్రతిష్ఠాత్మక చిత్రం పుష్ప%-%2 ది రూల్. ఈ సినిమా చిత్రీకరణ ఇప్పుడు వేగంగా సాగుతోంది. ఈ మూవీ షెడ్యూల్ ఎండింగ్ లో ఓ సాంగ్ ను మాట్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నారట. అల్లు అర్జున్,రష్మిక కాంబినేషన్లో ఈ రొమాంటిక్ సాంగ్ సాగనుంది. ఇందుకోసం ఆడవి నేపథ్యంలో ఓ భారీ సెట్ ను తీర్చిదిద్దుతున్నట్లు తెలుస్తోంది.

మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. అద్భుత విజయం సాధించిన 'పుష్ప: ది రైజ్ 'కి కొనసాగింపుగా రూపొందుతున్న ఈ "పుష్ప2' కోసం ఫ్యాన్స్ ఆసక్తితో ఎదురు చూస్తున్నారు. ఈ చిత్రానికి దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ అయిన సాంగ్స్ అద్భుత విజయం సాధించాయి. అటు యూట్యూబ్ లోనూ మంచి బజ్ క్రియేట్ చేశాయి.డైరెక్టర్ సుకుమార్ రైటింగ్స్..మైత్రీ మూవీమేకర్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా డిసెంబర్ 6న రిలీజ్ కాబోతుంది. దేవిశ్రీప్రసాద్ స్వరాలు అందిస్తున్న ఈ చిత్రంలో ఫహాద్ ఫాజిల్, ధనుంజయ, సునీల్, అనసూయ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు.



పీకాక్ బ్లూ చీరలో శ్రద్ధా దాస్ స్టన్స్

## కేతిక శర్మ.. కిల్లర్ లుక్స్ కి ఫిదా అవ్వాల్సిందే



మొదట మోడలింగ్ లోకి అడుగుపెట్టిన కేతిక శర్మ, తన అందం, స్టైల్, క్యూట్ నెస్ తో యూత్ లో గుర్తింపు తెచ్చుకుంది. కేతిక యూట్యూబర్ గా కెరీర్ ప్రారంభించి, అక్కడ తన పాపులారిటీతో సినిమాల్లో ఛాన్సులు దక్కించుకుంది. తన మొదటి సినిమా రొమాంటిక్ లో ఆకాష్ పూరి సరసన నటించి మంచి ఫేమ్ తెచ్చుకుంది. ఆ సినిమాలో కేతిక తన గ్లామర్, యాక్టింగ్ టాలెంట్ తో ప్రేక్షకుల మనసు దోచుకుంది. తొలి సినిమాతో మంచి పేరును సంపాదించినా, ఆ తర్వాతి ప్రాజెక్టులు లక్ష్య మరియు రంగ రంగ వైభవంగా ఆశించిన విజయాన్ని అందించలేకపోయాయి. అయినప్పటికీ, కేతిక తన క్యూట్ లుక్స్ తో యూత్ లో క్రేజ్ సంపాదించుకుంటూనే ఉంది. ఆమెకి వచ్చిన అవకాశాలు పెద్దగా బ్లాక్ బస్టర్స్ కాకపోవడం వల్ల, టాలీవుడ్ లో తనకి నిరంతరంగా మంచి బ్రేక్ కోసం ఎదురు చూస్తోంది. బ్రో సినిమాతో మళ్ళీ తెరపై కనిపించిన కేతిక, పవన్ కళ్యాణ్, సాయి తేజ్ లతో కలిసి నటించింది. ఈ సినిమా మంచి విజయాన్ని సాధించినప్పటికీ, కేతిక కి మరింత గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది. ఇక సోషల్ మీడియా ద్వారా తన క్రేజ్‌ను కాపాడుకుంటూ, అందమైన ఫోటో షూట్స్‌తో తరచూ అభిమానులను ఆకట్టుకుంటోంది. రీసెంట్ గా కేతిక తన స్టైలిష్ లుక్స్ తో అభిమానులకు ఒక రకమైన ఫ్యాషన్ సిగ్నల్ ఇస్తూ ఫోటోలు పంచుకుంటోంది. ఈ ఫోటోలకు ఫ్యాన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండటం, తన అభిమానులతో కంటెక్ట్ లో ఉండటం వల్ల, కేతిక తన క్రేజ్ ను ఎప్పటికప్పుడు పెంచుకుంటూ చేస్తోంది. ప్రస్తుతం కొన్ని కొత్త ప్రాజెక్ట్స్ కోసం చర్చలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ ఆమెకు మంచి కథలు, పాత్రలు వస్తే, త్వరలోనే టాలీవుడ్ లో కేతిక శర్మ టాప్ హీరోయిన్ గా ఎదిగే అవకాశం ఉన్నదని ఆమె అభిమానులు ఆశిస్తున్నారు.